కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
శనివారం 15, జులై 2023 16 పేజీలు

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా
# ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ నియమితులయ్యారు. తెలంగాణలో 31 మంది ఐఎఎస్‌లకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2లో...

# బడి సంచులా.. బస్తాలా....?

2 లో..

- బరువే బరువు.. భారంగా చదువు
- బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాల్యం పుస్తకాల బరువుతో భారంగా మారుతోంది. బ్యాగు నిండా పుస్తకాల మోతతో చిన్నారులు అల్లాడిపోతున్నారు. తమ సామర్థ్యానికి మించిన బరువును మోయలేక వారి నడుములు ఒంగి పోతున్నాయి. ఇక రెండు, మూడు అంతస్థులలోని తరగతి గదులలోకి వెళ్లాలంటే విద్యార్థులకు నరకమే. పుస్తక భారంతో విద్యార్థి శారీరక ఎదుగుదల ప్రమాదంలో పడుతున్నా ప్రభుత్వాలకు మాత్రం పట్టడం లేదు. పుస్తకాల బరువు విద్యార్థి శరీర బరువులో 10శాతానికి మించకూడదని చిల్డ్రన్స్ స్కూల్‌బ్యాగ్ యాక్ట్-2006 చెపుతున్నా, రెట్టింపు (100శాతంపైగా) బరువుతో విద్యార్థుల నడ్డి విరిగిపోతుంది. నర్సరీ, ఎల్‌కెజి, యుకేజి విద్యార్థులు అసలు పుస్తకాలే మోయవద్దని చట్టం చెపుతున్నా పట్టించుకున్న నాథుడే లేదు.








## పకడ్బందీగా ఓటరు జాబితా
# రూపకల్పన

**పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**
**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్ష సమావేశం 2023 అవగాహన, ఈవిఎంలు, వివి ప్యాట్‌ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్‌పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. 2 లో..



## ప్రజల సొమ్ము అధికారుల నిర్లక్ష్యంతో దళారుల పాలు



2 లో..

- ఉమ్మడి జిల్లా పరిధిలో... మిల్లర్ల పాత బాకాయిలు.. 500వందల కోట్ల పైచిలుకు..?
- మిల్లులపై దాడులు ఆపుటకు.. కదిలిన మిల్లర్లు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యం, ప్రభుత్వం రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయాలి. తెలంగాణ సర్కార్ ప్రభుత్వ పాలన నిబంధనలకు లోబడి, ప్రభుత్వ బ్యాంకుల నుండి వేలాది కోట్ల రూపాయలు అప్పులు తీసుకుని, వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటే..



# ప్రజల సొమ్ము అధికారుల నిర్లక్ష్యంతో దళారుల పాలు

మొదటి పేజీ తరువాయి..

కొందరి దళారి వ్యాపారుల చేతుల్లో చిక్కుకున్న పౌరసరఫరాల శాఖ అధికారుల ఉదాసిన వైఖరితో ప్రభుత్వ ఖాజనాకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సుమారు 500కోట్ల రూపాయల పైచిలుకు విలువ చేసే ధాన్యాన్ని 100లోపు మిల్లుల యాజమాన్యాలు అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో, గత 15రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ కార్పోరేషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు కొనసాగిస్తున్నారు. గడిచిన వారం రోజుల్లో హుజురాబాద్ పట్టణంలోని మిల్లులలో మూడు దఫాలు తనిఖీలు నిర్వహించగా, ఒక్క మూడు మిల్లుల పరిధిలోని 2020-21, 2021-22 సంవత్సరాలకు గాను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల నుండి సిఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కింద తీసుకున్న వరిధాన్యాన్ని మర ఆడించి ఎసికెల ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలైన ఎఫ్‌సిఐ(ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా), సివిల్ సప్లై శాఖకు బియ్యం ఇవ్వవల్సి ఉంది. అలాంటిది అధికారుల తనిఖీలలో వరిధాన్యం లేకపోగా, ధాన్యాన్ని అమ్ముకుని క్యాష్ చేసుకున్నట్లు విచారణలో వెల్లడవుతున్నది. హుజురాబాద్‌లోని మూడు మిల్లులలో 21కోట్ల విలువ చేసే వరిధాన్యం బకాయిలు పడగా, పాత జిల్లా పరిధిలో పారాబాయిల్డ్, రా రైస్ మిల్లులు 542 పైచిలుకు ఉన్నాయి. హుజురాబాద్ తనిఖీలలో రాష్ట్ర పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, విజిలెన్స్ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డి ప్రభాకర్, సురేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో బోర్నపల్లిలోని సాయిట్రేడర్స్, మహాలక్ష్మి, వరుణ్‌తేజ, వినాయక ట్రేడర్స్ ఇతర మిల్లులలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఒక్కొక్క మిల్లులలో 5861 బస్తాలు, మరో మిల్లులో 27550 బస్తాలు, ఒక్కో మిల్లులో 19600బస్తాలు వక్కదారి పట్టినట్లు విజిలెన్స్ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. రెండు రోజుల క్రితం వరుణ్‌తేజ రైస్‌మిల్లులో సుమారు 12కోట్ల విలువ చేసే వరిధాన్యం కంటికి కినిపించకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి సిఎంఆర్ కింద వరిధాన్యం తీసుకున్న రైస్ మిల్లులు నడిపి ఆ బియ్యాన్ని ఎఫ్‌సిఐ, సివిల్‌సప్లై శాఖలకు ఎసికెల ద్వారా అందించవల్సి ఉంది. బియ్యం గోదాములలోకి పోయిన 24గంటలలోపే కేంద్ర ప్రభుత్వం డబ్బు మంజూరు చేస్తుంది. ఆ విధంగా వచ్చిన డబ్బును రాష్ట్రం ప్రభుత్వం అప్పుతీసుకున్న బ్యాంకులకు అసలు, వడ్డీ కలిపి చెల్లిస్తూ ఉంటుంది. కొందరు దళారి రైస్ మిల్లుల వ్యాపారుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో బ్యాంకుల్లో అప్పులు చెల్లించలేకపోతుంది. దీనికి ప్రధాన కారణం కొందరు రైస్‌మిల్లు యజమానులు, పౌరసరఫరాల శాఖ అధికారులు కుమ్మక్కై తీసుకున్న ధాన్యానికి తిరిగి బియ్యం ఇవ్వకున్న, అలాంటి మిల్లులకే తిరిగి ప్రతి సీజన్‌లో వేలాది క్వింటాళ్ల వరిధాన్యాన్ని అప్పగిస్తుండడంతో అలాంటి వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో రాష్ట్ర పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ సర్దార్



రవీందర్ సింగ్, విజిలెన్స్ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హుజురాబాద్‌లో మూడుసార్లు, జమ్మికుంట పట్టణంలో ఒక్కసారి తనిఖీలు నిర్వహిచండంతో కరీంనగర్ పాత జిల్లా పరిధిలో తప్పుడు విధానాలకు పాల్పడే రైస్ మిల్లుల యజమానులకు ఒంటిలో వణుకుపుట్టింది. మరికొంత మంది రైస్ మిల్లర్లు సిఎంఆర్ కింద ప్రభుత్వ వరిధాన్యాన్ని తీసుకుని దూర ప్రాంతాలకు ధాన్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకుంటూ, సిఎంఆర్ స్థానంలో ప్రభుత్వం పేదలకు పంచుతున్న రేషన్ బియ్యాన్ని అనేక వక్రమార్గాలలో బియ్యాన్ని పాగు చేసుకుని, రిసైక్లింగ్ చేసి అదే బియ్యాన్ని యధావిధంగా ప్రభుత్వానికి పెడుతున్నారు కొందరు మిలర్లు. ఒక్క హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతంలోని 14 మిల్లుల వ్యాపారులు 50కోట్ల రూపాయల మేర వరిధాన్యం వారి వద్ద మూడు సంవత్సరాలుగా ఉండి పోయిందని తనిఖీలు చేస్తున్న అధికారులు వెల్లడించడం గమనార్హం.

**మిల్లర్ల రియల్ ఎస్టేట్ దందా..?**

ప్రభుత్వం పరంగా రైస్ మిల్లులను అద్దుపెట్టుకుని సిఎంఆర్ కింద ప్రతియేటా రెండు సార్లు కోట్ల రూపాయలు విలువ చేసే సిఎంఆర్ వరిధాన్యాన్ని తీసుకుంటున్న మిలర్లు దూర ప్రాంతాలకు అమ్ముకుంటున్న కొందరు వ్యాపారులు ఆ సొమ్ముతో పలుచోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు అధికార వర్గాల విచారణలో వెల్లడైనట్లు తెలుస్తుంది. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతానికి చెందిన కొందరు రైస్ మిల్లర్లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి బాకీ పడి ఉన్నట్లు తెలుస్తుంది. దీనికి అంతటికి పౌరసరఫరాల శాఖ అధికారుల అండదండలు ఉండడం మూలంగానే జరుగుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

**మిల్లర్ల గగ్గోలు**..వారం రోజులుగా కరీంనగర్ పాత జిల్లా పరిధిలో జరుగుతున్న పౌరసరఫరాల శాఖ దాడులతో బెంబెలెత్తిన, తప్పులు చేసిన మిల్లర్లు గగ్గోలు పెట్టారు. శుక్రవారం అత్యవసరంగా జిల్లా రైస్ మిల్లర్ల సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. ఆ సమావేశానికి జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతానికి చెందిన మిల్లర్లు తరిలివెళ్లారు. ప్రభుత్వానికి బకాయి ఉన్న బియ్యాన్ని ఎఫ్‌సిఐకి చెల్లించమని, వారు తీరస్కరిస్తున్నారని, పౌరసరఫరాల శాఖకే ఎసికెల ద్వారా బియ్యాన్ని అందిస్తామని పలువురు మిలర్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని మిల్లులపై దాడులు ఆపివేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలియవచ్చింది.

# పకడ్బందీగా ఓటరు జాబితా రూపకల్పన

మొదటి పేజీ తరువాయి..

ఈ వీడియో సమావేశంలో స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రెండవ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు మనకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటిని పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధ్రువీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధ్రువీకరణ పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని తెలిపారు. ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన జిల్లా ఎన్నికల ప్రణాళికను సమర్పించాలని సూచించారు. ప్రతి నియోజక వర్గంలో ఈవిఎం, వివి ప్యాట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎఫ్ఎల్‌సి పూర్తయిందని, సరిగా పని చేస్తున్న ఈవిఎం, వివి ప్యాట్ యంత్రాల వివరాలు రాజకీయ పార్టీలకు ఇవ్వాలవని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా వాహనాలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామం, ఆవాసాల వారీగా పర్యటించి ఈవిఎం, వివి ప్యాట్




యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించాలని, సెప్టెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కె.వీరబ్రహ్మచారి, ప్రాంతీయ రవాణా అధికారి రంగారావు, ఎన్నికల డిటి ప్రవీణ్, సంబంధిత సెక్షన్ అధికారులు, తదితరులున్నారు.



## పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్

మొదటి పేజీ తరువాయి..



సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్‌గా కొనసాగుతున్న ముజమ్మిల్ ఖాన్‌ను పెద్దపల్లి కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇక్కడ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ టిఎస్ ఫుడ్స్ ఎండిగా బదిలీ అయ్యారు. 2017 యుపిఎస్సీ సివిల్స్‌లో 22వ ర్యాంక్ సాధించిన ముజమ్మిల్ ఖాన్ రిటైర్డ్ డిజి ఏకే ఖాన్ కుమారుడు. అదేవిధంగా కరీంనగర్ జడ్పీ సిఇవోగా కొనసాగుతున్న చెక్క ప్రియాంక పెద్దపల్లి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌గా నియమితులయ్యారు.

## రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చేది కాంగ్రెస్ పార్టీయే

**- పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి**



**వేములవాడటౌన్,ప్రభాతవార్త:** రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార టిఆర్ఎస్ పార్టీ ఇన్ని సంవత్సరాలుగా రైతులను మోసం చేస్తూ కాలం గడిపిందని, ఇప్పుడు కరెంటు పేరుతో కొత్త తరహా మోసం చేయాలని చూస్తుందన్నారు. మీరు ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎన్ని చేసినా గతంలో ఉచిత కరెంటుతో పాటు రైతులకు పేదలకు మహిళలకు అన్ని వర్గాలకు ఉపయోగపడే 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, పెన్షన్, ఇంకా గొప్ప గొప్ప పథకాలు కాంగ్రెస్ పార్టీ తెచ్చి పేదలకు న్యాయం చేసిందని గుర్తు చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో అధికార బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కళాకారులు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో ఎమ్మెల్యే రమేష్‌బాబును జిల్లా సమాఖ్య కళాకారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 16 ఆదివారం నాడు వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘంలో కళాతపస్వి ఎల్లా పోశెట్టి బయోపిక్ చిత్రీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోశెట్టి, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిలాల ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సేవా సంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మిద్దె వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మకు ఘనంగా బోనాలు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం రెండవ కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులు వేములవాడ రూరల్ అర్బన్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల మొక్కు చెల్లించుకున్నారు. గత 10 సంవత్సరాల క్రితం ఏర్పాటైన సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా ఆషాడ మాసంలో బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మవారికి బోనాలమొక్కు సమర్పించి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పెద్దపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణం లక్ష్మణ్, కోశాధికారి వెలిచాల తిరుపతి, సహాయ కార్యదర్శులు గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, ఒరగంటి శ్రీశైలం, సూత్రం శ్రీనివాస్, సావనపల్లి కమలాకర్, ప్రదీప్, శ్రీనివాస్, నవీన్, రాజేందర్, వద్దాల తిరుపతి, అనిల్, గంధం శ్రీనివాస్, సాయిరాం, పసునూరి తిరుపతి, సంపేట బాలాజీ, సాయి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కూలిపోయి రోడ్డుపై పడిన భవనం పైకప్పు...తృటిలో తప్పిన ప్రమాదం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలోని నంది విగ్రహం సమీపాన గల ఓ ఇంటిపైన పోర్టీకోకు చుట్టూ నిర్మించిన గోడ మనుషులు నడిచే రోడ్డుపై పడిపోవడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురికి చెందిన ఇక్బాల్ ఇల్లుపైన మొదటి అంతస్తుతో పాటు రెండవ అంతస్తుకు సంబంధించిన పోర్టికో గోడ వర్షానికి తడిసి శిథిలావస్థకు చేరింది.కాగా ఉన్నట్టుండి ఒక్కసారిగా రోడ్డుపై పడడంతో చుట్టు ప్రక్కల వారు భయపడి పరుగులు తీశారు.ఇదే వీధిలో ఓ ప్రైవేట్ స్కూల్లో వందలాది మంది విద్యార్థులు చదువుతుండగా లంచ్ విరామం సమయానికి కొద్ది నిమిషాలు ముందు ఇట్టి సంఘటన చోటుచేసుకుంది.కొద్ది నిమిషాలు ఆలస్యంగా సంఘటన జరిగినట్లయితే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పెద్ద ప్రమాదం జరిగేదని కాలనీవాసులు చర్చించుకుంటున్నారు.ఇట్టి సంఘటన జరగడంతో స్థానిక పోలీసులు మున్సిపల్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కొంత సమయం వీధిలో రాకపోకలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.రోడ్డుపై వద్ద శిథిలాలను ట్రాక్టర్లో జెసిబి సహకారంతో తరలించారు.మొదటి అంతస్తు పోర్టికో గోడ సైతం ప్రమాదకరంగా ఉండడంతో,మున్సిపల్ అధికారులు జెసిబి సహకారంతో దానిని తొలగించేందుకు ప్రయత్నించగా ఇక్బాల్ కుటుంబ సభ్యులు దానిని తొలగించకుండా అడ్డుపడ్డారు.దాంతో మున్సిపల్ అధికారులు తొలగించకుండానే వెళ్లిపోయారు.ఇదిలా ఉండగా మరోసారి ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉందని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు,కాలనీవాసులు చర్చించు కుంటూ,ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భవన నిర్మాణానికై కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### సంఘీభావం తెలిపిన కెకె మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం ఎస్సీ కాలనీలో కాలనీవాసులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారంతో మూడవ రోజుకు చేరుకుంది. దీక్ష శిబిరంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బ్యాంక్ మరియు రాజకీయ ప్రయోజనాల కోరకు దళితులను వాడుకుని వారిపట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చెన్నచూపు చూస్తుందని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచన విధానమే తన విధానమని, నక్సలైట్ల ఎజెండానే నా ఎజెండాని, రాష్ట్రంలోని ప్రజలకు అపురూపమైన ఇండ్లు నిర్మిస్తానన్న కెసిఆర్ ప్రగల్బాల మాటలు ఏమయ్యాయని ఎద్దేవ చేశారు. కాలనీలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌ను కూల్చి వాటి స్థానంలో నూతన భవనం నిర్మిస్తామని చెప్పి ప్రొసిడింగ్ సైతం ఇచ్చి ఎందుకు పనులు జరుగడంలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని దళితులన్నా, అణగారివర్గాల ప్రజలన్నా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు గిట్టదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రుణ సౌకర్యం కల్పించేదని అన్నారు.కూల్చి వేసిన స్థానంలో తక్షణం అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కెకె వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, నాయకులు యాదుల్లా, లచ్చయ్యలతో పాటు ఎస్సీ కాలనీవాసులు దోసల చంద్రం, దోసల ఉపేంద్ర, జెల్ల బూదయ్య, జీడి బాల్‌కుమార్, బేకుమల్ల బాలయ్య, బాలనర్సులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పదవీ విరమణ పొందిన, పొందనున్న పలువురు అధికారులు వెంకటేశ్వర్ రావు, శంకరయ్య, జోసెఫ్, జగన్నాథంలను స్థానిక బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో ఆర్జీ 1 ఏరియా సివిల కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఎజిఎం సివిల్ బి.నవీన్, ఆర్జీ 1 సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.రాజలింగు, ఎ.రాంరెడ్డి, అంకాల రాజమొగిలి, సిహెచ్.స్వామి, కుర్మ శ్రీనివాస్, కొల్లూరి శ్రీనివాస్, కె.భద్రయ్య, సిహెచ్.తిరుపతి, జానీ, దేవేందర్ రెడ్డి, ఎన్.సదానందం, గోలి శ్రీనివాస రావు, కొల్లూరి విజయేందర్, పి.గంగరాజు, టి.సదానందం తదితరులున్నారు.

## వరద కాలువ వంతెన వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో గల వరద కాలువ బ్రిడ్జి వద్ద శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించారు. అయితే సదరు వ్యక్తికి సంబంధించిన వివరాలు లభించలేదని, మృతి చెందిన వ్యక్తి ప్యాంటు, టీ షర్టు ధరించి ఉన్నాడని సుమారు 60 ఏళ్ళు వయస్సు కలిగి ఉంటాడని, ఇతన్ని గుర్తు పట్టి, అతనికి సంబంధించిన వివరాలు తెలిపిన వారు వెంటనే మల్యాల పోలీస్ స్టేషన్ కి సమాచారం అందజేయాలని లేదా మల్యాల ఎస్ఐ 8712656830, లేదా సిఐ కోటేశ్వర్ 8712656818 సెల్ నెంబర్ కు సమాచారం అందజేయాలని మల్యాల ఎస్ఐ తీగల అశోక్ కోరారు.

## పంచాయితీ కార్యదర్శిపై కాంట్రాక్టర్ దాడి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శి నారాయణపై అదే గ్రామానికి చెందిన గంట రాజేశ్వరరావు అనే కాంట్రాక్టర్ దాడికి పాల్పడిన సంఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు. ఆయన కథనం మేరకు నారాయణ గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విధులు ముగించుకుని బయటకి వస్తున్న క్రమంలో రాజేశ్వర్‌రావు కార్యదర్శిపై నానా దుర్భాషలు ఆడుతూ చేతులతో తానా ఇష్టానుసారంగా దాడికి పాల్పడగా నారాయణ ఫిర్యాదు మేరకు రాజేశ్వర్ రావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా పంచాయితీ కార్యదర్శి నారాయణపై దాడికి నిరసనగా మండల పంచాయితీ కార్యదర్శులు, నాయకులు నారాయణకు మద్దతు తెలిపినట్లు సమాచారం.


## కార్మికుల నిరవధిక సమ్మెకు బీజేపీ నాయకుల సంఘీభావం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికై గంభీరావుపేట మండల కేంద్రంలో తొమ్మిది రోజులుగా చేస్తున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు శుక్రవారం మండల బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశానికి సిపాయి ఎంత అవసరమో గ్రామానికి సఫాయి కార్మికుడి సేవలు కూడా అంత అవసరమని, నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏసీలో కూర్చుండే వారికి జీతాలు పెంచుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల సమస్యల పట్టింపుపై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సఫాయి సిబ్బంది న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే వారు చేసే ప్రతి కార్యక్రమానికి బీజేపీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మండల బీజేపీ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, నాయకులు పత్తి స్వామిరాజ్, మహేష్, మురళి, రమేష్, విగ్నేష్, దేవరాజు, బాల్‌రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## డాడీ బై.. మమ్మీ బై చచ్చిపోతున్నా..

- -వట్టిమల్లలో చెట్టుకు ఉరేసుకున్న బాలుడు
- -సూసైడ్ వీడియో తీసి స్నేహితునికి పంపిన వైనం
- -అందరిని కలిసివేసిన హృదయవిదారక ఘటన
- -సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
- -తల్లి మందలించిందని బాలుడి ఘాతుకం

కోనరావుపేట,ప్రభాతవార్త



డాడీ బై.. మమ్మీ బై నేను చచ్చిపోతున్నా.. డాడీ బతుకలేనూ, ఇక పోతున్నా, నేను గిట్లా చనిపోతే నా బాడీని కోసి మట్టిలో పాతేయండ్రి..చనిపోతున్నా ఆఖరికి, చెట్టుకు కట్టుకున్నా..పోతున్నా ఇగా, భరత్ అన్నా బై, గణేష్ అన్నా బై.. చెల్లెను పెద్దాయాక పెండ్లి చేసేయిండ్రి,పెండ్లి చేసే రోజు నా ఫోటో ముంగటా పెట్టుండ్రూ.. నామనసు చూసినట్లు ఉంటది. అన్నా అమ్మ గిట్లబాధపడుతుండ్రూ.. అమ్మ నన్ను కొట్టనందుకు కాదన్నా.. ఎవరో చెప్పిన మాటలకు బాదేస్తుందన్నా.. నేను చనిపోతున్నా ఇగా అన్నా.. ఈ బతుకు కుక్క బతుకన్నా.. పుడితే గొప్పోని ఇంట్ల పుట్టాలే లేకుంటే పేదోడి ఇంట్లో పుట్టాలే కానీ, అన్నా అమ్మ, నాన్నను చెల్లెలును అందరిని మంచిగా చూసుకో.. నా బాడీ దొరకలాంటే పది పదిహేను రోజులుం దొరుకతది అన్నా.. అందరికి బై అన్నా.. అంటూ ఓ బాలుడు సూసైడ్ వీడియో కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఈ వీడియో చూసిన ప్రతి ఒక్కరూ కంటి నీరు పెట్టుకున్నారు. చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచుకున్న 15 ఏళ్ల కొడుకు వీడియోలో తాను బాధపడ్డ తీరునూ చెప్పుకుంటూ ఆత్మహత్య చేసుకుంటుండగా కాపాడ లేని, అడ్డుకోలేని,నిశ్సహయస్థితిలోఉన్న ఆ తల్లిదండ్రులు పడ్డ బాధను వర్ణించడం ఎవరితరం కాలేదు. ఈ బాధ ఏ తల్లిదండ్రులకు రావద్దని ఈ వీడియో చూసిన ప్రతి ఒక్కరూ బోరుమన్నారు.

కోనరావుపేట మండలం వట్టిమల్ల కమ్మరిపేట తండాకు చెందిన భూక్యజ్యోతి- రాజుల కొడుకు భూక్య దినేష్(15)అనే బాలుడు అటవీ ప్రాంతంలో బిట్కు చెట్టుకు పంచెతో ఉరేసుకోని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్సై రమాకాంత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. తొమ్మిదో తరగతి వరకు చదువుకోని ఇంటి వద్దనే ఉంటున్న దినేష్ స్థానిక దుకాణంలో సిగరేట్ డబ్బాను దొంగలించాడని యజమాని మాలోతు కాంతి ఇంటికి వచ్చి గొడవకు దిగిందన్నారు. దినేష్ తల్లి గోడవ చేయవద్దని, సిగరేట్ డబ్బా పైసల్ ఇస్తామని బ్రతిమిలాడిన వినకుండా కులం చిట్టి రోజు పంచాయతీ పెట్టి పరువు తీస్తానని కాంతి చెప్పడంతో, తీవ్రమనస్తాపానికి లోనైనా దినేష్ గురువారం ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయాడన్నారు. సాయంత్రం వరకు వెతికిన లాభం లేకపోవడంతో వట్టిమల్ల గ్రామ శివారులోని దుర్గమ్మ ఒర్రె గల గుట్ట బోరుకు చెట్టుకు ఉరేసుకోని శుక్రవారం తెల్లవారుజామున శవమై కనిపించాడన్నారు. తన కొడుకు మృతికి మాలోతు కాంతి కారణమని బాలుడి తండ్రి భూక్య రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ వివరించారు.

## అండర్ గ్రౌండ్ హౌస్‌లో పడి బాలుడు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్‌కు చెందిన రాపోలు వెంకట కృష్ణ దంపతులకు ఇద్దరు కుమారులు. వెంకట కృష్ణ బైక్ మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వెంకట కృష్ణ చిన్న కుమారుడు ఆదిత్య ఏడాదిన్నర బాబు. శుక్రవారం 10గంటల ప్రాంతంలో బాబు తల్లి ఇంట్లో వంట పనులు చేస్తుండగా, బాబు ఇంటి ముందు ఆడుకుంటూ ఇంటి ఆవరణలో ఉన్న అండర్ గ్రౌండ్ హౌస్‌లో అకస్మాత్తుగా పడి కొట్టుమిట్టాడుతూ మృతి చెందాడు. కాసేపటికి బాబు తల్లి బాబుని వెతకగా, కనిపించకపోవడంతో హౌస్‌లో తేలాడు. వెంటనే గమనించిన తల్లిదండ్రులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి బాబును తీసుకు రాగా అప్పటికే బాబు మృతి చెందాడని వైద్యులు తెలిపారు. తండ్రి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయేందర్ తెలిపారు. ఏడాదిన్నర బాబు అనుకోకుండా అకస్మాత్తుగా హౌస్‌లో పడి మృతి చెందగా, శాస్త్రి నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అభం శుభం తెలియని బాలుడు మృతి చెందడంతో శాస్త్రి నగర్ వాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు మహిళలు కంట తడి పెట్టారు.

## క్షేత్ర స్థాయిలో పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని దుంపేట్ గ్రామంలో పచ్చిరొట్ట ఎరువు వేసిన రైతు పొలాని న్ని మండల వ్యవసాయాధికారి కె.యోగిత క్షేత్ర స్థాయిలో సందర్శించి, రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువు అనేది ప్రధానంగా నేలను కప్పి ఉంచి, సేంద్రీయ నత్రజనిని నేలలో స్థిరీకరించి, సేంద్రీయ కర్భనాన్ని నేలకిస్తుందన్నారు. జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా రైతులకందించడం జరిగిందన్నారు. రైతులు 30నుండి 40రోజుల లోపల జనుము, జీలుగ పూత దశలో ఉన్నప్పుడు భూమిలో కలియదున్ని ఎస్ఎస్‌పీ చల్లడం వల్ల పచ్చిరొట్ట ఎరువు బాగా కుళ్లి నేలకు కావాల్సిన సేంద్రీయ పదార్థాన్ని అందిస్తాయి. పచ్చిరొట్ట ఎరువులను వాడటం వల్ల నేలకు నీటిని నిలిపి ఉంచుకునే శక్తి పెరుగుతుందన్నారు. నేలకోతను నివారించి నేలపై పొరను రక్షిస్తుందని, ఒక ఎకరం భూమిలో పచ్చిరొట్ట పంటను కలియదున్నటం వలన ఎకరాకు సిఫారుసు చేసిన యూనియాలో ఒక బస్తా యూరియాను తగి ంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను మోసంచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**మానకొండూర్, ప్రభాతవార్త :**



దళితులకు 3ఎకరాల భూమి, డబల్‌బెడ్ రూమ్, దళితబంధు అమలు చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చి నెరవేర్చకుండా దళితులను మోసం చేస్తున్నారని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు అన్నారు. శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా మండల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డం నాగరాజు మాట్లాడుతూ ప్రతి దళితుడికి దళితబంధు పథకం ద్వారా 10లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పకోవడం తప్ప దళితుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్‌వర్మ, బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరచారి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, లక్ష్మణాచారి, మండల ప్రధాన కార్యదర్శులు సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, కొండ్ర స్వప్న, కొండ్ర లక్ష్మి, ఉడుంటి వసంత, బోడ సంధ్య, కన్నం లక్ష్మి, గసికంటి పోచవ్వ, కాల్వ సాయి, గుండేటి లక్ష్మీనారాయణ, రేణిగుంట సాగర్, అభి, కొంకటి అనిల్, సంపత్, అరెల్లి శ్రీహరి, కొండ్ర సురేష్ పాల్గొన్నారు.

## కొండపల్కలలో పోచమ్మ బోనాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని కొండపల్కల గ్రామంలో రజకసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రజకసంఘం ఇంటింటా పోచమ్మ బోనాలు చేపట్టి డప్పు చప్పుళ్లతో ర్యాలీగా బయలుదేరి దేవాలయం చేరుకుని పాడి,పశువులు పిల్లపాపలు ఆయురారోగ్యాలతో జీవించేలా చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం అధ్యక్షుడు శాతరాజు సంపత్, శాతరాజు యాదగిరి, అంతగిరి పోశాలు, అంతగిరి సంపత్, లింగంపల్లి శంకర్, మొండయ్య, శ్రీనివాస్, తిరుపతి, రాజు, వీరయ్య, గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నలగొండ తిరుపతి, దూరం తిరుపతి, రజకసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని పశువైద్య కళాశాల, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సందరి ్శంచారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం వల్ల నాలుగు ప్రాణాలను కాపావచ్చన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలను కొనియాడారు. సుమారు 43మంది బోధన, బోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు వైద్య కృష్ణప్రసాద్,అరుణకుమారీ, సురేష్, ప్రొఫెసర్లు డాక్టర్ పి.నాగరాజు, సకారం, సునీల్‌కుమార్ మిశ్రా, పరుశురాం, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రైతులపట్ల ముసలి కన్నీరు

### డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ రైతులపట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారని డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మ దగ్ధంచేసి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శుక్రవారం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ శవయాత్ర చేపట్టి, రాష్ట్ర మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను పల్లెమీది చౌరస్తాలో ఉరితీసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో క్వింటాల్‌కు పదికిలోలు రైస్‌మిల్లర్లు దోపిడి చేస్తే, దోపిడిని అడ్డుకోలేని అసమర్థ నాయకులు రాష్ట్ర పౌరసఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తూ విమర్శిస్తున్నారని తెలిపారు. 2004లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని మొదటి సంతకం చేసిన ఘనత వైయస్సార్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మండల నాయకులు చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్, రామిడి తిరుమల్‌రెడ్డి, గసికంటి సంపత్, మర్రి ఓదెలు, బాకారం శ్రీనివాస్, కనకం అశోక్, కొండ్ర సురేష్, పులి కృష్ణ, రాపాక సుభాష్, ఎడ్ల శ్రీధర్‌పటేల్, నియోజకవర్గ నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ మండలంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. మండల పరిధిలో ముగ్గురు దళిత బంధు లబ్ధిదారుల యూనిట్లను ఆయన పరిశీలించారు. సుల్తానాబాద్ ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో దళిత బంధు పథకం కింద పంపిణీ చేసిన రెండు ట్రాక్టర్లు, ఒక అశోక లేలాండ్ వాహనాన్ని పరిశీలించి, అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన కాల్వల సంపత్, గట్టెపల్లి గ్రామానికి చెందిన దాసరి సంపత్, భూపతిపూర్ గ్రామానికి చెందిన కొవ్వంపల్లి శ్రీనివాస్‌లు దళిత బంధు పథకం కింత తమకు కేటాయించిన యూనిట్ల ద్వారా గతం కంటే ఆదాయం పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన్ శర్మ, ఎగ్జిక్యూటివ్ అధికారి పి.రవికుమార్ రావు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.




## అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణం కూల్చివేత

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని హాజీపుర ఏరియాలో అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న బిల్డింగ్‌ను నిర్మాణాన్ని కూల్చివేసినట్లు మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గృహా నిర్మాణాలు అనుమతి పొందిన బిల్డింగ్ పర్మీషన్ ప్లాన్ ప్రకారం కాకుండా, విరుద్ధంగా నిర్మించే నిర్మాణాలను ఉపేక్షించేది లేదని తెలంగాణ మున్సిపల్ చట్టం -2019 నిబంధనల ప్రకారం అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ ఏ.ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను గుర్తించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచిన గౌరవవేతనం రూ.3వేలు అందించాలని, గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను అందించాలన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ. 18వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం ద్వారా నిత్యావసర సరుకులు, కోడిగుడ్లు, గ్యాస్ సిలేండర్లు సరఫరా చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కొంక భాగ్య, ఒరగంటి పోసక్క, సంగం పద్మ, గంగు, విజయ, దేవక్క, పరమేశ్వరి, హారిక, హైమద్వి, ఆవిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హైస్కూల్లో బోనాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణం లోని భీమునిదుబ్బ ప్రాంతంలోని సాయి జీనియస్ హైస్కూల్‌లో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాల కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వేసిన అమ్మవారి, పోతరాజుల వేశాలు, సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్, ప్రిన్సిపాల్ చౌకి సుధలు మాట్లాడుతూ తెలంగాణలో అనాధిగా వస్తున్న ఆచార వ్యవహారాలు, బోనాల ప్రత్యేకతపై విద్యార్థులకు వివరించామన్నారు. అంతరించి పోతున్న మన సంస్కృతి, సాంప్రదాయాలను మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ సబ్ యూనిట్ ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ సబ్ యూనిట్‌ను తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కరీంనగర్ కమాండింగ్ అధికారి దానియల్ లార్జం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఎన్‌సీసీ సబ్ యూనిట్ సాధించిన పాఠశాలలో రెండవదని, కోరుట్ల పట్టణంలో లిటిల్ జీనియస్ పాఠశాల మొదటిదన్నారు. ఎన్‌సీసీ వల్ల విద్యార్థులో ఐక్యత, క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి, నైతికత అలవడుతాయని, ఎన్‌సీసీలో శిక్షణ వల్ల ఉద్యోగావకాశాలు పొందడంతో అధిక ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుబేదార్, సాగర్‌సింగ్, సార్జెంట్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వినోద, డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## రైతు పక్షపాతి సిఎం కెసిఆర్..గొప్ప పథకం రైతుభీమా

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
రైతుపక్షపాతి సిఎం కెసిఆర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మండల బాలపెల్లి గ్రామానికి చెందిన రైతు గుంటి చిన్న మల్లయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల రైతుభీమా ప్రొసిడింగ్స్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నముక అని,తెలంగాణలో ఏ రైతు మరణించిన వారికి అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల రూపాయల రైతుభీమా పైసా ఖర్చు లేకుండా వారి ఖాతాల్లో జమ చేస్తోందని అన్నారు.రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ యావత్ రైతాంగం ఆర్థికంగా బలపడటమే లక్ష్యంగా కార్యచరణ రూపొందిస్తూ అన్ని విధాల ఆదుకుంటున్నారని అన్నారు.ఎంతటి కరువు ఉన్నా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని పడమర నుండి తూర్పుకు



పారిస్తున్న అపార భగీరథుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి,గుంటి రవి,గంగ మల్లయ్య,గంగరాజం,శశి,మహేష్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాల సంఘం నూతన కార్యవర్గం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట గ్రామంలో ఇటీవల మాల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా స్థానిక ఎంపిటిసి ముగాల రాజేశ్వరి-సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతన కార్యవర్గాన్ని అభినందించి,ఆ సంఘ అధ్యక్షుడు ఎర్రం తిరుపతిని శాలువాతో ఘనంగా సత్కరించారు.కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఆయన భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు పత్రం అందజేశారు.స్థానిక ఎంపిటిసి ముగాల రాజేశ్వరి-సత్యం,కుల సంఘ నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్,సంఘ ఉపాధ్యక్షులు తరాల నవీన్,బత్తిని అంజి,ప్రధాన కార్యదర్శి బత్తిని నాగరాజు,తరాల సతీష్,ముగాల శ్రీధర్,బత్తిని నారాయణ,బత్తిని నర్సయ్య,మాదాసు నర్సయ్య,బత్తిని మండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రప్లే స్కూల్‌లో ఘనంగా ఆషాడమాస బోనాలు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో సిద్దార్థ విద్యాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక రవీంద్రప్లే స్కూల్లో ఘనంగా ఆషాడమాసం బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నుండి విద్యార్థులు,బోనాలతో ర్యాలీగా స్థానిక గాజుల పోచమ్మ వరకు వెళ్లిపెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు,పోతురాజు వేషాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్స్ బి.శ్రీధర్‌రావు, బి.హరిచరణ్‌రావు,బి.రజిత, బి.అజిత,జె.మౌనిక,కె.కిషన్,జె.రాజులతో పాటు గాజుల పోచమ్మ,ఆలయ చైర్మన్ గాజుల రాజేంధర్,ఉపాధ్యాయులు పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ ముదిగంటి రవీంధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
భారత్ సురక్ష సమితి నాయకులు ఆధ్వర్యంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ముదిగంటి రవీంధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి దీవెనలతో నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఆ తరువాత పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిండునూరేళ్లు సంతోషంగా ఉంటూ పుట్టినరోజు వేడుకలు ఇలాగా మా అందరి సమక్షంలో జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,మహేష్,శీల గంగారాం,లక్ష్మారెడ్డి,మదిషెట్టి మల్లేషం,బడే శంకర్,గదసు భూమన్న,బోగ దేవన్న,నరేందుల శ్రీనివాస్,బండారి మల్లికార్జున్,ప్రసాద్‌రావు,వనమాల సత్యనారాయణ,బొందుకురి శ్రీనివాస్,నరేంధర్‌రాజు,గజాజు సంతోష్, అరుణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

ధర్మపురి,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ డిమాండ్ చేస్తూ, బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. సందర్భంగా పలువురు దళిత మోర్చా నాయకులు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అర్హులైన దళితులకు దళితబంధు పథకం అందించాలని,అలాగే భూమిలేని వారికి మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని,ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.చెప్పులు కుట్టే వారికి,డప్పులు కొట్టేవారికి రూ.5 వేలు పెన్సన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీరికి స్థానిక బిజెపి నాయకులు సంఘీభావం తెలుపుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత మోర్చా నాయకులు ఎలగుర్తి లక్ష్మినారాయణ,ఓరుగంటి చంద్రశేఖర్,దొనకొండ నరేష్,కడారి గంగాధర్,బిజెపి నాయకులు బండారు లక్ష్మణ్, నలుమాసు వైకుంఠం,పిల్లి శ్రీనివాస్,బెజ్జారపు లవన్, ఆకుల శ్రీనివాస్,సంగెపు గంగారాం,గాజు భాస్కర్, పల్లెల సురేంధర్ పాల్గొ న్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం

### -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 29వ వార్డుకు చెందిన తస్లీమ్ సుల్తానాకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1.25 లక్షల విలువగల చెక్కును వారి ఇంటి వద్ద స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వార్డుకి చెందిన ఏర్రవేనీ రాజవ్వకు రూ.22 వేలు,చందా జమునకు రూ.18 వేలు,కడార్ల రాజేశ్వరికి రూ.22 వేలు మంజూరు కాగా లబ్దిదారుల ఇంటి వద్ద స్వయంగా అందజేశారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్.అనంతరం స్థానిక నాయకులుతో కలిసి వార్డులో కలిసి టీ తాగిన ఎమ్మెల్యే.వెంట కౌన్సిలర్ పంబాల రాముకుమార్,మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,నాయకులు కుస్రు హజారీ,జంగిలీ రాజేష్,జంగా గణేష్,నరేష్,రాజేష్,శ్రీకాంత్,మని,తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలిగా గౌరవ్వ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. శుక్రవారం సిఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సదస్సు జరుగగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి పరిష్కారానికి చేయాల్సిన మార్గాలపై చర్చించారు.మధ్యాహ్నం భోజన కార్మికుల జిల్లా నూతన అధ్యక్షురాలిగా ముత్యాల గౌరవ్వ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇందూరి సులోచన,ఉపాధ్యాక్షులుగా వెలుమలపెల్లి వెంకటాచారీ,సిపెల్లి పద్మ,కల్లూరి రాధ,కోశాధికారిగా చిలువేరి లక్ష్మి,సహాయ కార్యదర్శులుగా సబ్బ చంద్రయ్య,పైడిపెల్లి సరిత,భాగ్యలు ఎన్నికయ్యారని ప్రధాన కార్యదర్శి సులోచన తెలిపారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మానస స్కూల్లో షీటీం,ఎచ్‌టియు,సైబర్ క్రైమ్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.విద్యార్థిని,విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారువిద్యార్థినులను వేధింపులకు గురిచేసిన,ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో,కళాశాలలో బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీటీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు.అదే విధంగా షీటీం పనివిధానం,పోక్సో ఆక్ట్,ఈవిటిజీంగ్, ర్యాగింగ్,గుడ్‌టచ్,బ్యాడ్ టచ్,అమ్మాయిల వేదింపులుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీటీమ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఎఎస్ఐ వాలీబెగ్,మహిళా కానిస్టేబుల్,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో శుక్రవారం గోరింటాకు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు గోరింటాకు వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గోరింటాకు వల్ల కలిగే లాభాలతో పాటు దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరిస్తూ విద్యార్థులతో కలిసి గోరింటాకును అరచేతులకు పెట్టుకుని సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథయానంద్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# నిలిచిన పనులు....తప్పని అవస్థలు

-మల్లాపూర్ నుండి గుండంపల్లి మధ్య బ్రిడ్జి నిలిచిన నిర్మాణం

-గుండంపల్లి-మల్లాపూర్ రోడ్

-ఎమ్మెల్యే చెప్పిన వినని కాంట్రాక్టర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రం నుండి గుండంపల్లి గ్రామానికి వెళ్ళే దారిలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఒర్రె ప్రవాహిస్తే రెండు గ్రామాల ప్రజలు ప్రయాణీకులకు ఇబ్బం దులు తప్పవని రోజు ప్రయాణం చేసే వారు వాపోతున్నారు. అలాగే గుండంపల్లి గ్రామం నుండి మల్లాపూర్ వచ్చే రోడ్ 3కిలో మీటర్లు శంఖుస్థాపన జరిగి కాంట్రాక్టర్‌కి అప్పగించి నెలలు గడిచినా పనులు ప్రారంభానికి నోచుకోలేదు. నిర్మాణ పనుల



గురించి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో పలుమార్లు చెప్పించిన కా ంట్రాక్టర్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రెండు గ్రామాల ప్రజలు, ప్రయా ణీకులు కాకుండా ధర్మారం, సాతారాం, కోరుట్ల వెళ్ళే వారికి దగ్గరి ప్రయాణం, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకో వాలని గ్రామ ప్రజలు ప్రయాణీకులు కోరుతున్నారు.

## రైతు భీమా నమోదు పత్రాల సేకరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో రైతు భీమా నమోదు పత్రాలను శుక్రవారం వ్యవసాయాధికారిణి లావణ్య ఆధ్వర్యంలో సేకరించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఈనెల 18వరకు వచ్చిన కొత్త పట్టదారు పాస్‌పుస్తకాలు కల్గిన రైతులు వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద అప్లికేషన్ ఫామ్ పట్టదారు పాస్‌పుస్తకం, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు తీసుకుని స్వయంగా వచ్చి రైతు భీమా నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే ఇది వరకు రైతు భీమా చేయించుకున్న రైతులు ఏదైనా ఆధార్‌కార్డుల్లో మార్పులు ఉన్న నామిని పేరు మార్చాలనుకున్న వారు వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారినిని సంప్రదించగలరు.

## కెసిఆర్ పాలనలో శరవేగంగా అభివృద్ధి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రతి గ్రామం, మండల కేంద్రాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని జడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు లు పేర్కొన్నారు. డిఎంఎఫ్టి, మండల ఫండ్స్, జడ్పి నిధులతో మెట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరం, విశ్రాంతి భవనంను ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనాలను ప్రారంభించారు. అంతకు ముందు ప్రారంభోత్సవానికి వచ్చిన జడ్పిచైర్‌పర్సన్, ఎమ్మెల్యేలను ఎంపిపి ఘన స్వాగతం పలికి మొక్కను బహుకరించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంఒ అధికారులు ఎజెండా అంశాలను చదివి వినిపించారు. మండలంలో ఏమైనా సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా జడ్పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వంలో అత్యధిక అభివృద్ధి పనులు కోరుట్ల నియోజకవర్గంలోనే జరిగాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కకు నీరు అందించాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



హరితహారంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ జగదీ శ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడానికి ఫిట్టింగ్ చేయిస్తు మొక్కలు నాటే శుక్రవారం కార్యక్రమం చేప ట్టారు. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్ మాట్లా డుతూ ప్రతిరోజు నాటిన మొక్కలకు నీరు పోయాలని తెలిపారు. నాటిన మొక్కల చుట్టూ సాసరింగ్ చేయాలని తెలిపారు. నేషనల్ హైవే ఇరువైపుల మొదటి వరుసలో పూల మొక్కలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మొక్కలను సంరక్షించినచో అవి మనకు ఆక్సిజన్ ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, విజయ్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ధర్నాకు బిజెపి సంఘీభావం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :




సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నిరవధికంగా చేపట్టిన ధర్నాను బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్‌లు శుక్రవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 8/2023 అమలు చేసి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, నాయకులు కొక్కు గంగాధర్, గుంటుక సదాశివం, జెఎన్.సునీత, దొనికెల నవీన్, యాదగిరి బాబు, జుంగుల అనిల్, కలికోట శ్రీకాంత్, జెట్టి రూపేష్, ఎంపిటిసి శివకుమార్, సునంద, సరస్వతి, సులోచన, చిట్టవేణి లక్ష్మి, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఎల్లంకి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ఎల్లంకి రాజేశం ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సమావేశమైన ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రధాన కార్యదర్శిగా తాటిపల్లి సతీష్‌బాబు, కోశాధికారి కేశెట్టి నాగభూషణం లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ వైశ్యుల అభ్యున్నతికి పాటు పడుతూ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఒత్తిడి తీసుకు వస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కోశెట్టి విద్యాసాగర్, రాజేందర్, లింగమూర్తి గంప రాజశేఖర్, జనార్ధన్, సాయి తేజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పాదాలకు వినతిపత్రం అందజేసిన బిజెపి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

అణగారిన అట్టడుగు వర్గాల అభివృద్ధిని ఆకాంక్షించిన అంబేద్కర్ పాదాలకు మెట్‌పల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షుడు సుంకె ఆశోక్, అవినాష్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేస్తూ అబద్దపు హామీలతో ఓట్లు దండుకుని దళితుల ఆశల పల్లకిపై చింపుతుంటే తప్ప దళిత సమాజానికి చేసింది శూన్యమని ఎస్సిల ఓట్లను కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ చూస్తున్నారా తప్ప దళితుల అదర్శాలలో అనువంతైన సత్కరించడంలో టిఆర్ఎస్ పార్టీ కనీసం ఆలోచించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్‌గౌడ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, బిజెపి నాయకులు జెఎన్.సునీత, కొక్కు గంగాధర్, గుంటుక సదాశివం, దొనికెల నవీన్, మద్దెల లావణ్య కొల్లెపు శ్రీనివాస్, తోపారపు రాజేందర్, పిన్నంశెట్టి గంగాధర్, తోకల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజుకు చేరిన గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె

ఎలిగేడు, ప్రభాతవార్త :



తమ సమస్యలు పరిష్కరించాలని ఎలిగేడు ఎంపిడివో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 9 వ రోజుకు చేరింది శుక్రవారం సమ్మెకు తాపీ మేస్త్రీ సంఘం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజు, నరసయ్యకు వినతిపత్రం అందజేసిన సిబ్బంది అధికారులతో మాట్లాడి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తాపీ మేస్త్రీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



18 సంవత్సరాలు నుండిన ప్రతి ఒక్క యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బిట్ల సుధాకర్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ బిట్ల సుధాకర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న నేరుగా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వియోజనులందరూ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని లేదా నేరుగా తహసీల్దార్ కార్యాలయం వచ్చి దరఖాస్తు ఇవ్వవచ్చని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో దృష్టి ఉంచుకొని ఆయా గ్రామాల్లో బిఎల్ఓ చే ఓటర్ల మార్పులు, చేర్పులు, తప్పుల సవరింపు జరుగుతున్నాయని ఓటర్లు ఇది గమనించి మార్పులు చేర్పులు చేసుకోగలరని వారు కోరారు.

## పోరాటం యాత్రను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో నేడు చేపట్టే యువపోరాట యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఓబిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమొరెడ్డి విజయ్ ఆజాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువ పోరాట యాత్ర నేడు పట్టణానికి చేరుకుంటున్న తరుణంలో వారికి ఘన స్వాగతం పలికి ఆహ్వానిస్తూ ఇట్టి యువపోరాట యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంల టిపిసిజ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి రమేష్‌బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామాట్ వంశీ గుండా మధు, పెంట ప్రణయ్, ఏలేటి మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనను కాంక్షిస్తున్న దేశ ప్రజలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో అందుతున్న సంక్షేమ పాలనను దేశ ప్రజలు కాంక్షిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలు పార్టీలు, సంఘాల నుంచి నాయకులు, యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యి వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. నాయకులు వనపాకల విజయ్, వంగల బలరాం రెడ్డి, అరిగెల శ్రావణ్, వంశీ, గుండా వెంకటేష్, కిషోర్, శ్రావణ్, భరత్, ప్రణీత్, కుమార్, రాంరెడ్డి, రాజ్‌కుమార్, శ్రీధర్, మనోహర్, చోటు, రాకేష్, అశోక్, గోపి పార్టీలో చేరిన వారిలో ఉండగా, కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, ఎన్‌వి. రమణారెడ్డి, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణవేణి, సాగంటి శంకర్, సర్పంచ్‌లు కృష్ణ, రాజేష్, జగన్, నాయకులు నారాయణదాసు మారుతి, పర్లపల్లి రవి, పిల్లి రమేష్, జావిద్ పాషా, మేడి సదానందం, కలువల సంజీవ్, ఐలయ్య యాదవ్, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

# మున్సిపల్‌లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపల్‌లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బిజేపి పట్టణ అద్యక్షుడు నాగుల శ్రీనివాపస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ బిజేపి కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శివనగర్‌లో అక్రమంగా బిల్డింగ్ కట్టి మున్సిపల్ అదాయనికి గడ్డి కొట్టడం జరుగుతుందని అన్నారు. సోంత నియోజవర్గలపై మున్సిపల్‌లో జరుగుతున్న మంత్రి కేటిఆర్ ఎందుకు ప్రశ్నించడం జరగడం లేదని అన్నారు.సిరిసిల్ల ఎన్నిసార్లు అక్రమ కట్టడలపై ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అవినీతిపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కైలాష్, నరేష్,



అంజన్న , రాజు, శ్రీహరి,మైసయ్య,శ్రీనివాస్, శ్రీధర్, వెంకటేశం,వేణు తదితరులు పాల్గొన్నారు.

# డిలక్స్ బస్సులు సర్వీసులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల డిపో నుండి కరీంనగర్‌కు ప్రజల సౌకర్యాం డిలక్స్ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.శుక్రవారం పాత బస్టాండ్‌లో డిలక్స్ నాన్ స్టాప్ బస్సులను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పెద్దలకు 80రుపాయలు, పిల్లలకు 40 రుపాయలు అందుబాటులో టికెట్ ధరలు ఉంటాయిని తెలిపారు. సిరిసిల్ల నుండి ఉదయం 6గంటల నుండి సాయంత్రం 18.20 వరకు, కరీంనగర్ నుండి 7.15 నుండి రాత్రి 20.00 వరకు సర్వీసులు తిరుగుతాయిని అన్నారు. ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రారంబోత్సవంలో డిపో మేనేజర్ మనోహర్, వార్డు కౌన్సిలర్ జాగిరి శైలు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాంత్, లకుపతి,గాలయ్య,నర్సయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్‌గా చంద్రయాన్ 3 ప్రత్యక్ష ప్రసారం

ముత్తారం, ప్రభాతవార్త.

ఇస్రో ఆధ్వర్యంలో చంద్రయాన్ 3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నాం 2.35 గంటలకు విజయవంతంగా ప్రయోగించగా, ముత్తారం జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు డిజిటల్ తెరపైన చంద్రయాన్ 3 ప్రయోగాన్ని ఉత్సాహంతో తిలకించారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూస్తూ 150 కోట్ల భారతీయులు ఆనందంతో కేరింతలు కొట్టారు. చంద్రయాన్ 3ని ప్రయోగిస్తున్న సందర్భంలో విద్యార్థులందరూ ప్రయోగాన్ని డిజిటల్‌గా తిలకించడం విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందని ఉపాధ్యాకులు పేర్కొన్నారు.

# షిర్డీ సాయినాథుని సేవలో కోలేటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



షిర్డీలోని సాయిబాబాను తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నాం హారతిలో పాల్గొన్న దామోదర్ తదనంతరం బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు దామోదర్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరుగబోయే తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని బాబాను ప్రార్థించామని అన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రామగుండంలో ఏర్పాటు చేయాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రామగుండంలో ఏర్పాటు చేయాలని పాలకుర్తి మండల యువకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పాలకుర్తి ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోదావరిఖనిలో సబ్ రిజిస్టర్‌కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల పాలకుర్తి, అంతర్గాం మండలాల ప్రజలకు దూరం భారంతో ఇబ్బందులు ఏర్పడుతాయని అన్నారు. మూడు మండలాలకు అనుకూలంగా రామగుండం ఉందని, ఇక్కడ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే అందరికి అనువుగా ఉంటుందని అన్నారు. గోదావరిఖని మున్సిపల్ కాంప్లెక్స్‌లో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల అక్కడ చౌరస్తాలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కాబట్టి పార్కింగ్‌కు స్థలం ఉండదని దీంతో ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పందించి, సబ్ రిజిస్టర్ కార్యాలయంను రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వద్ద ఏర్పాటు చేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ సమావేశంలో మెరుగు నరేష్, ఈసారపు శివ, పెద్దపల్లి పవన్, సంతపురి లింగమూర్తి, తలారీ తిరుపతి, దేవి శ్రావణ్, తీర్థాల హారీష్, మేకల హారీష్, వినయ్, నవీన్, మల్లేష్ తదితరులున్నారు.





# ఎంపీడీవోకు కనిపించని చెత్త,చెదారం

**-ఎంపీడీవో ఆఫీస్ ఎదుట లోపించిన పారిశుద్ధ్యం**

**- ఆఫీసే ఇలా ఉంటే, మండల పరిస్థితి ఎలా ఉంటుందో**

కోనరావుపేట,ప్రభాతవార్త



వాన కాలం పారిశుద్ధ్యం లోపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన ఎంపీడీవో కార్యాలయం, అలాంటి కార్యాలయం వద్దనే చెత్త చెదారం ఉంటే, మండల పరిస్థితి ఎలా ఉంటుందోనని వచ్చిన వారు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద చెత్త కుప్పలు పడి ఉన్న వాటిని తొలగించే వారే కరువయ్యారు. మండలంలో పారిశుద్ధ్యం పనులు లోపించకుండా ఎప్పటికప్పుడు చూడాల్సిన అధికారి ఆఫీస్ ముందే చెత్త చెదారం ఉంటే ఎలా అని ఆఫీస్‌కు వచ్చిన వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, చెత్త చెదారం తొలగించి శుభ్రంగా ఉంచాలనీ స్థానికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే రమేష్‌బాబును కలిసిన నిజామాబాద్ బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును తన నివాసంలో కలిశారు. శుక్రవారం గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు లక్ష్మన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రమేష్‌బాబును కలిసిన నాయకులు గ్రామానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ కోసం సీఎం కేసీఆర్‌ను కలిసి ఆమోదం చేసినందుకు శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంటనే బీఆర్ఎస్ మండల నాయకులు వంగపెల్లి శ్రీనివాస్, మాదాసు భూమయ్య, కొడిముంజ రాజు, బాసప్రణయ్‌లు ఉన్నారు.

# రైతు కల నేరవేరింది..!

**- నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు ప్రత్యేక హోదా**
**- సీఎం కేసీఆర్‌ను కలిసి విన్నవించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు**
**- రైతు ముంగిటా మార్కెట్ యార్డ్ సేవలు - ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషికి మురిసిన రైతులు**
**- త్వరలోనే మార్కెట్ సేవలు అందుబాటులోకి**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు పట్టణాలకు తీసుకవెళ్లె కష్టాలు మండల రైతులకు తీరనున్నాయి. రైతు ముగింటకే వ్యవసాయ మార్కెట్ యార్డు సేవలు అందనున్నాయి. వేములవాడ వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి ప్రత్యేక మార్కెట్ కమిటీగా త్వరలోనే కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో ఉన్న మార్కెట్ అవతారమెత్తనున్నది. మండలంలో ఉన్న 28 గ్రామాల రైతులకు సేవలందించనున్నది. వ్యవసాయ మార్కెట్ కమిటీ రూ.30 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకోని 2018 సెప్టెంబర్ 16న అప్పటి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.గత ఐదు ఏళ్లుగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వేయాలనే మండల రైతుల కల నేరవేరింది. దీనికి వేములవాడ నియోజవకర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు కృషికి రైతాంగం మురిసిపోయింది. రైతు పక్షపాతిగా పేరుతెచ్చుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమేని రమేష్‌బాబు మరో మారు ఆ మాటను సార్థకం చేసుకున్నాడు. రెండు రోజుల క్రితం సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీగా ప్రత్యేక హోద కల్పించాలని వినతి ఇవ్వడంతో వెంటనే స్పందించి, అమోదం తెలిపారు. మార్చి 24ను వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కలిసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని విన్నవించుకోవడం, వెంటనే స్పందించిన మంత్రి తగు చర్యల నిమిత్తం శాఖ ఉన్నతాధికారులను ఆదేశించి, వెను వెంటనే జరిగిపోయాయి. అందుకు అనుగుణంగా మార్కెట్ కమిటీ ఏర్పాటుకు ముసాయిదా నోటిఫికేషన్ మంజూరీ చేయాలని మార్కెటింగ్ అధికారులకు ఉత్తర్వులు అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందనరావు జారీ చేశారు. దీంతో ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న మండల రైతుల కల నేరవడంతో పాటు త్వరలోనే పూర్తి స్థాయి సేవలందనున్నాయి.

**ఎమ్మెల్యే కృషికి మండల ప్రజలు రుణపడి ఉన్నాం**
**- వంగపల్లి సుమలత, వైస్ ఎంపీపీ కోనరావుపేట**

నిజామాబాద్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీగా త్వరలోనే ఏర్పాటు అయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబకు మండల ప్రజలు రుణపడి ఉన్నాం. ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న రైతులకు





ఈ తీపి కబురు ఎంతో సంతోషాన్నినించింది. ఈ మార్కెట్ కమిటీతో మండల రైతులకు పూర్తి స్తాయిలో సేవలందడం, వారి కష్టాలు తీరనున్నాయి. ప్రత్యేక వ్యవసాయి కమిటీగా ఏర్పాటు చేసేందుకు పాటు పడ్డా ఎమ్మెల్యే రవేష్‌బాబుకు నిజామాబాద్ ప్రజల,మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు.

**రైతులకు సేవ చేయడం అదృష్టంగా బావిస్తున్నా**
**- డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, ఎమ్మెల్యే వేములవాడ నియోజకవర్గం**



నా తండ్రి ఆశాయాలను అందిపుచ్చుకోని, ఆయన అడుగుజాడాల్లోనే రైతులకు సేవలందిస్తున్నాను. కోనరావుపేట మండలం తనకు ప్రత్యేకం. మొదటి నుంచి రైతులు సేవ చేసేందుకు ముందుకు ఉంటాను. త్వరలోనే కోనరావుపేట కొనసీమ కానున్నది. మల్కాపేట రిజర్వాయర్ ప్రారంభం పూర్తి చేసుకోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సాగునీరందనున్నది. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కానున్నది. నిజామాబాద్ ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ కమిటీతో రైతులకు పూర్తి సేవలందినున్నాయి. రైతుల కష్టాలు తీరడం నాకు సంతోషాన్ని నిస్తుంది. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాను.సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల అండతో ఈప్రాంతాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకపోయేందుకు శక్తివంచనాల లేకుండా కృషి చేస్తా.

# అర్హులైన విలేకరులందరికి నివేశ స్థలాలు ఇవ్వండి






**- అధికార పార్టీ నేతలు చొరవ తీసుకోవాలి.. కేసిఆర్ విలేకరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**
**- కొనసాగుతున్న జర్నలిస్టుల రిలే నిరహార దీక్షలు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ వస్తే.. అన్ని వస్తాయన్నారు.. తెలంగాణ వచ్చింది. తొమ్మిదిన్నర ఏండ్లు గడిచింది. 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామీణ ప్రాంత విలేకరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నివేశ స్థలాలు, కనీసం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇంత వరకు ఇవ్వకుండా ఎందుకు తత్సారం చేస్తున్నారో.. అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు ఆలోచనలు చేయలంటూ గత నాలుగు రోజులుగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్ వద్ద వంద మందికి పైగా చిన్న, పెద్ద ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో పనిచేస్తున్న విలేకరులు చేస్తున్న నిరవదిక రిలే నిరహార దీక్షలకు రోజు రోజుకు మద్దతు లభిస్తుంది. 2018 సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చం ద్రశేఖర్ రావు అసెంబ్లీలో మాట్లాడుతూ హైద్రాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చివరకు ఫోటోగ్రాఫర్లకు సైతం నివేశ స్థలాలు బేషరతుగా ఇస్తామని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని, వాళ్లు మా కుటుంబ సభ్యులని, అన్న కేసిఆర్ మాటలకు, హామీలకు ఇప్పటికి పెద్ద మనస్సుతో కట్టుబడి ఉండి, ఈ గ్రామీణ ప్రాంత విలేకరులకు సత్వరం నివేశ స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేతలు పంతాటి రవీందర్, నేదురు సమ్మయ్య, చౌడమల్ల యోహన్, వరికొప్పుల శ్రీనివాస్, యేబూషి సంపత్, సంతోష్‌లు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్, హైద్రాబాద్ అనేక ప్రాంతాలలో పాత్రికేయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధేశాల మేరకు నివేశ స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. జమ్మికుంటలో ఇవ్వడానికి అధికార పార్టీ నేతలకు, అధికారులకు ఏ నిబంధనలు అడ్డువస్తున్నాయో.. ఈ ప్రాంత ప్రజలకు తెలపాలని వారు డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని వందలాది మంది జర్నలిస్టులు సంవత్సరాల తరబడి ఎన్నో పొరాటాలు, ఎన్నో ఉద్యమాలలో పాల్గొని చివరకు ఇదే గాంధీచౌక్‌లో జర్నలిస్టులు ఐకమత్యంగా ఉండి, ధూంధాం నిర్వహించిన సంఘటనలను అధికార పార్టీ నేతలు ఒక్కసారి నెమరువేసుకోవాలని జర్నలిస్టు సంఘం నాయకులు వారి ఆవేదన వ్యక్తం చేసారు. గడిచిన 25సంవత్సరాల కాలంలో ఏల్లమీద లెక్కబెట్టే కొద్ది మంది సీనియర్ విలేకరులకు తప్ప మిగతా విలేకరులకు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ఏ మేరకు సహకరించారో.. ఆత్మవలోకనం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు. సమాజంలో అన్ని కులాలు, మతాలతో పాటు అత్యంత అల్ప సంఖ్యాకులు విలేకరులే అన్న విషయం అధికార పార్టీ నేతలు విస్మరించవద్దని వారు విజ్ఞప్తి చేసారు. ఉప ఎన్నికల సమయంలో జమ్మికుంటకు వచ్చిన మంత్రులు హరీష్‌రావు, గంగుల కమాలాకర్, కొప్పుల ఈశ్వర్‌లు విలేకరులకు హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. జిల్లా మంత్రి గంగుల కమాలాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిలు చొరవ తీసుకుని పేద జర్నలిస్టుల పక్షాన నిలబడి తక్షణమే దీక్షలను విరమింపజేయాలని జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## పిఆర్‌సి కమిటి ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలి

**- రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి**




**జమ్మికుంట, ప్రభాత వార్త:** పిఆర్‌ఎసి కమిటి ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదును చేపట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా విద్యా, వైజ్ఞానిక రాష్ట్ర సభను అక్టోబర్‌లో నిర్వహిస్తున్నామని దీనికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత నెల జూన్ తో పిఆర్ఎసి గడువు ముగిసినందున ప్రభుత్వం వెంటనే నూతన పిఆర్‌సి కమిటిని నియమించి ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎ. నరహరి మాట్లాడుతూ... గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు లేకపోవడం వలన ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ప్రభుత్వం వెంటనే ప్రమోషన్లు ఇచ్చి బదిలీలు నిర్వహించాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే పూరించాలని ప్రతి పాఠశాలకు స్వావెంజర్లను, అటెండర్లను నియమించాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సదానందం మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు, బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు రాజయ్య, ఉమ, సదానందం, శ్రీకాంత్, వేణు, సంపత్, రాజిరెడ్డి, విజేందర్ రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి దశలో కొండగట్టు దొంగతనం కేసు

**- కొండగట్టు చోరీ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు**
**- ఇప్పటికే ఆరుగురు అరెస్టు,ఇంకొకరి కోసం ఇతర రాష్ట్రాలలో గాలింపు - జగిత్యాల డిఎస్పీ ప్రకాష్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఫిబ్రవరి 23న అర్ధరాత్రి జరిగిన చోరీ కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల డిఎస్పీ ఆర్.ప్రకాష్ మాట్లాడుతూ చోరీ కేసులో ఇప్పటికే ఆరుగురిని రిమాండ్‌కు పంపించామన్నారు.ఈ సంఘటనలో బాధ్యులైన మరొకరు పరారీలో ఉన్నారని అతని కోసం ఇతర రాష్ట్రాలలో వెతుకుతున్నామన్నారు.జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు మల్యాల సిఐ కోటేశ్వర్,మల్యాల,కొడిమ్యాల ఎస్సైలు అశోక్,వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని,కొండగట్టు బస్టాండ్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడిని విచారించగా కొండగట్టు చోరీ కేసులో ప్రధాన నిందితుడు కర్ణాటకకు చెందిన రామారావు జాదవ్ అని తేలిందన్నారు.అతని నుంచి ద్విచక్రవాహనం స్వాధీన పర్చుకుని రిమాండ్‌కు పంపించినట్లు డిఎస్పీ ప్రకాష్ పేర్కొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్ళను అరికట్టాలి

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు విద్యార్థుల నుండి అధిక ఫీజులను వసూలు అరికట్టాలని మల్యాల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటకం వినయ్ తో పాటు నాయకులు శుక్రవారం మల్యాల తహశీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు డ్రెస్సులు వారు చెప్పిన ధరలకే కొనాలని ఒత్తిడి చేస్తున్నారని, ప్రైవేటు బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ చారి, రామాంజనేయులు, జలంధర్, వెంకటేష్, ప్రశాంత్, గౌతం, మనీష్, శశి రుతిక్ పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా చంద్రయాన్-3 విజయవంతం పట్ల సంబరాలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** విద్యార్థులకు అంతరిక్ష కేంద్రం పట్ల అవగాహన ఉండాలని, అంతరిక్షంలో చోటు చేసుకొనేటువంటి పరిణామాలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా ఆసక్తి పెరుగుతుందని, సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని అల్ఫోర్సన విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో నిర్వహించినటువంటి చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ.. భారతదేశం ఎపింక చేసుకున్న ప్రజాస్వామ్యంలో ఉత్తమంగా పలు పరిశోధనలు చేపట్టి విశేషంగా రాణించాలని కోరారు. నేడు మన భారతదేశంలో శాస్త్రవేత్తలు అహర్నిశలు కృషిచేస్తూ ఇతర దేశాలకు దీటుగా ఉంటున్నదని హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం నింగిలోకి ప్రవేశపెడుతున్న చంద్రయాన్-3 ఇతర దేశాలకు ఒక గొప్ప పాఠం అని, ఆదర్శనీయమని చెప్పారు. ఇది భారతదేశం నుండి మూడవ అంతరిక్ష సంబంధిత పరిశోధన అని, ఎంతో జాగ్రత్తగా, రహస్యంగా రూపొందించడం జరిగిందని, సుమారు 40 రోజుల తర్వాత అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశిస్తున్నదని చెప్పారు. చారిత్రాత్మక విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగుల మీ అవినీతి, కబ్జాలు, డొల్ల అభివృద్ధిపై ఆధారాలతో నిరూపిస్తాం బహిరంగ చర్చకు సిద్ధమా

- రెండు రోజులలో స్థలం, సమయం మీరే నిర్ణయించండి
- స్పందించకుంటే సోమవారం ఇందిరాచౌక్ వద్ద ఆధారాలను ప్రజలకు అందజేస్తాం
- మంత్రి గంగులకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సవాల్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** అవినీతి పాలన, భూకబ్జాలు, డొల్ల అభివృద్ధిపై ఆధారాలతో వస్తాం, స్థలం, సమయం మీరే నిర్ణయించండి, రెండు రోజులలో స్పందించకపోతే సోమవారం ఆధారాలను ప్రజలకు అందజేస్తాం అని మంత్రి గంగులకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సవాల్ విసిరారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేయడం మంత్రి గంగులకు వెన్నతో పెట్టిన విద్య అని, గురువారం రైల్వే ఓవర్ బ్రిడ్జికి వేసిన శిలాఫలకంలో నిధులకు సేతుబంధు పథకం నిధులని, ఫ్లెక్సీలు కట్టారని, రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు రావద్దని ఫ్లెక్సీలు కట్టించారని, ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చే వరకు గ్రామాలకు రావద్దని మేము కూడా ఫ్లెక్సీలు కట్టిస్తామని ఆయన హెచ్చరించారు. గంగుల చిల్లర రాజకీయాలు మాని, చిత్తశుద్ధి ఉంటే సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పిసిసి మెంబర్‌గా, నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా నేను విసిరిన సవాలును స్వీకరించి, బహిరంగ చర్చకు రావాలని నరేందర్‌రెడ్డి అన్నారు. జీకే యూత్, పికే యూత్ అని రచ్చకెక్కడం మాని చర్చకు సిద్ధం కావాలని నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సమద్ నవాబ్, చర్ల పద్మ, శ్రవణ్‌నాయక్, కొరివి అరుణ్‌కుమార్, లింగంపల్లి బాబు, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.చాంద్, దండి రవీందర్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, ఎగ్గడి శారద, మెతుకు కాంతయ్య, బత్తినీ చంద్రయ్య, లయక్, మహాలక్ష్మి, నేహాల్ అహ్మద్, జీడి రమేష్, ముక్క భాస్కర్, నెల్లి నరేష్, రాజ్‌కుమార్, మహమ్మద్ భారీ, సిరాజొద్దీన్, ఉప్పరి అజయ్ హనీఫ్, యోన, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# కోరా జాన్సన్ పాఠశాలల్లో చంద్రయాన్-3 ప్రయోగ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శుక్రవారం మధ్యాహ్నం 2:35 నిమిషాలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండో ప్రయోగ వేదిక నుండి ఎల్వీఎం 3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రమతి నింగిలోకి ఎగనున్న సందర్భంగా నగరంలోని కోరా జాన్సన్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు తమ దేశభక్తి చాటుకోని రాకెట్ మాడ్యూల్ తయారు చేసి, పాఠశాల ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక, దేశభక్తి గేయాలను ఆలపించి చంద్రయాన్-3 ప్రయోగానికి కృషి చేసిన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్‌రెడ్డి పాల్గొని, విద్యార్థులు కనబరిచిన ప్రతిభను చూసి నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా మారి దేశ ప్రగతికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం కావాలని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యాకో అడ్వాన్స్ మిషన్ ద్వారా ఇచ్చే నేత్రవైద్య సేవలను సద్వినియోగం చేసుకొండి

**కరీంనగర్‌టౌన్ ప్రభాతవార్త:** జిల్లా ఆసుపత్రి కంటి విభాగంలో ఫ్యాకో లేటెస్ట్ మిషన్‌ని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ వర్చువల్ ద్వారా, జిల్లా కలెక్టర్ కన్నస్ ఐఏఎస్ మాన్యువల్ ద్వారా జూన్ 28న ప్రారంభించడం జరిగింది. ఇలాంటి అడ్వాన్స్ ఫ్యాకో మెషిన్‌తో గురువారం డాక్టర్ ఇషికాశ్రీ తొలిసారి జిల్లా ఆస్పత్రిలో ఆరుగురికి ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ.. ఇలాంటి అడ్వాన్స్ ఫ్యాకో మిషన్‌తో పేషెంట్లకు స్కార్ లేకుండా బ్యాండేట్ లేకుండా 24 గంటల్లో ఇంటికి పంపొచ్చు అని అన్నారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్, అడిషనల్ ఆర్ఎంఓ డాక్టర్ నవీన మాట్లాడుతూ.. ఫ్యాకో అడ్వాన్స్డ్ మిషన్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అడ్వాన్స్ ఫ్యాకో మిషన్ మన జిల్లా ఆసుపత్రికి రావడం, ఎక్స్పర్ట్ అయిన డాక్టర్ ఇషికశ్రీ రెండు నుండి ఐదు నిమిషాలలో సర్జరీని పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



# అర్వింన్‌ట్రీ పాఠశాలలో చంద్రయాన్-3 విజయవంతం కోసం విద్యార్థుల ప్రార్థన

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** గగనతలంలో భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసేందుకు ఇస్రో చేస్తున్న చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులంతా పూలతో ప్రార్థించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రాకెట్ ఆకృతి ముందు పుష్పాలతో అలంకరించి చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాక్షింస్తూ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్ జి.రమణరావు పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రయోగంలో జరిగిన లోపాలను సరిదిద్దుకొని శుక్రవారం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 ప్రయోగం తప్పక విజయం సాధిస్తుందని ఆకాక్షించారు. ఇందుకు మాన ఇస్రో శాస్త్రవేత్తలను జాతి యావత్తు అభినందించాలని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఇస్రో తలపెట్టిన ఈ ప్రయోగం భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.







# అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాల వేడుక

- తెలంగాణ బోనాలకు ఘన స్వాగతం పలికిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనగానే గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బంగారు బోనం ఉత్సవ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దుర్గా మాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆషాడ మాసం రాగానే బోనాలను స్రపత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని, రాష్ట్ర రాజాదాని అయిన హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరూ పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని చెప్పారు. పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా రెట్టింపు ఉత్సాహంతో అకాశమే హద్దుగా నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను ప్రకృతి సరిగ్గా ఉండాలని, వర్షాలు సకాలంలో కురువాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వహిస్తారని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి. సుమారు 120 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా 50 మంది పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో వైభవోపేతంగా బోనాలు పండుగ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక 11వ డివిజన్‌లోని కట్టరాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం బోనాలు పండుగ సంబరాలు అంబరాన్నంటే విధంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలోని బాలికలందరూ బోనాలు ఎత్తుకొని, బాలురు పోతరాజుల వేషధారణతో, అమ్మవారి పాటలకు నృత్యాలతో చాలా అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించుకోవడం జరిగింది. కొందరు అమ్మాయిల శివసత్తుల వేషధారణ చాలా ఆకట్టుకుంది. పాఠశాలలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి, విద్యార్థినిలు అందరూ, మహిళా అధ్యాపక బృందం అందరూ బోనాలు ఎత్తి పాఠశాల నుండి స్థానిక కోతి రాంపూర్‌లోని పోచమ్మ దేవాలయం వరకు ఒక ర్యాలీగా వెళ్లి మొక్కులు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెఎంట్ గున్నాల క్రాంతికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బోనాలు పండుగను తెలంగాణ పండుగగా గుర్తించి బోనాల పండుగ విశిష్టతను ప్రపంచమంతా తెలిపే విధంగా మన తెలంగాణ ప్రభుత్వం చర్యలు వీధివీధిన బోనాల పండుగను చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ అర్చన దంపతులు, డైరెక్టర్ నల్ల దశరథం జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




# హుజురాబాద్ ఎంపిపి రాణిపై.. పది మంది ఎంపిటిసిలు తిరుగుబాటు..

-అవిశ్వాసంపై ఆర్డివోకు వినతిపత్రం..
-మా మనోభావాలు దెబ్బతిన్నయి..
మారుస్తారా.. మమ్మల్ని మారమంటారా..?

.జమ్మికుంట, ప్రభాతవార్త:





ప్రజాస్వామ్య పద్దతిలో హుజురాబాద్ మండలంలో పంచాయితీ రాజ్ పరిపాలన కొనసాగడం లేదని, రాచరిక పరిపాలన నడుస్తున్నదని, అన్ని విషయాలలో ఎంపిపి భర్త తలదూరుస్తున్నాడని, మా మనోభావాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మాకు ఈ ఎంపిపి వద్దు బాబోయ్.. మాకు వద్దు.. అంటూ శుక్రవారం హుజురాబాద్ మండలంలోని 12మంది ఎంపిటిసిలలో 10మంది ఎంపిటిసిలు, ఎంపిపిపై తిరుగుబాటు చేసి హుజురాబాద్ ఆర్డివో హరిసింగ్‌కు అవిశ్వాస తీర్మాణం పెట్టాలని వినతి పత్రం సమర్పించారు.

చాలా కాలంగా ఎంపిపి జోక్యం లేకుండానే, ఆమె భర్త సురేందర్ రెడ్డి అన్ని విషయాలలో ఇటు ఎంపిటిసిలను, అటు అధికారులను దూషనలు చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని, ఎంపిపి కార్యాలయంలో ఆ పక్కనే ఉన్న మండల పరిషత్ ఉపాధ్యక్షుల స్థానంలో కూర్చుంటున్నాడని, ఆయనకు ఎదురుతిరిగి మాట్లాడితే అభివృద్ధి పనులకు నోచుకోలేకపోతున్నామని, పలువురు ఎంపిటిసిలు విలేకరులతో వారి గోడును వెల్లబోసుకున్నారు.

తోటి మహిళలమన్న విషయాన్ని కూడా మర్చి మాపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, నాలుగు మాసాల క్రితమే అవమానాలు భరించలేక కరీంనగర్ కలెక్టరేట్‌కు వెళ్లి అవిశ్వాసానికి వినతిపత్రం సమర్పించామని, ఆయిన ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. 50శాతం మహిళలం ఉన్న ఎంపిటిసిలను తోటి మహిళ ఎంపిపి రాణి, మమ్మల్ని ఏనాడు గౌరవంగా చూడలేదని వారు వాపోయారు. వారి భర్త రాణి సురేందర్‌రెడ్డి అన్ని తనకుతాను ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ నాలుగు సంవత్సరాలుగా మమ్మల్ని చిన్న చూపు చూసారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

ఇప్పటికైనా బిఆర్‌ఎస్ పార్టీ పెద్దలు ఈ విషయంలో న్యాయంగా ఆలోచన చేసి అభ్యర్థిని మార్చాలని, బిఆర్‌ఎస్ పార్టీ ఏ అభ్యర్థిని సూచించిన పార్టీకి కట్టుబడి హుజురాబాద్ బిఆర్‌ఎస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థి ఎంపిపిగా ఉంటారని, ఎంపిపిలు మూకుమ్మడిగా విలేకరులకు విన్నవించారు.

**కోసమెరుపు...**

మేమంతా బిఆర్‌ఎస్ పార్టీ క్రీయశీలక కార్యకర్తలం, పార్టీకి కట్టుబడి ఉన్నం, మా మనోభావాలను వారు కాలరాసారు కాబట్టి, మేము అవిశ్వాసానికి కంకణబద్దులై నిలిచాము. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై మాకు అపారమైన గౌరవం, నమ్మకం ఉంది. బిఆర్‌ఎస్ పార్టీ ఎంపిటిసే.. ఎంపిపిగా తిరిగి కొత్తగా ఎంపిక కావాలి. అది మా అందరి అభిమతం, మా ఆత్మగౌరవాన్ని మన్నించి 30రోజుల వ్యవధిలో చట్టపరంగా అవిశ్వాసం తీర్మాణం ప్రవేశపెట్టి, కొత్త ఎంపిపిని ఎంపిక చేయాలని, లేని పక్షంలో పెద్దలు మారకపోతే.. మేమే మారవల్సి వస్తుందని ఎంపిటిసిలు బాహటంగా తెగేసి చెబుతున్నారు.

హుజూరాబాద్ వార్త

## డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



దళితులను మోసం చేసిన రాష్ట్రప్రభుత్వానికి కనువిప్పు కలగాలని తెలియజేస్తూ శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిళిపాలెం గ్రామంలో భారతీయ జనతాపార్టీ దళిత మోర్చ మండల అద్యక్షులు ఎల్కపల్లి స్వామి ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్ రూం ఇండ్లు,దళిత బంధు పథకాలను అర్హులైనవారందరికి పూర్తి స్ధాయిలో అందజేసి న్యాయం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బిజేపి మండల అద్యక్షుడు సుగుర్తి జగధీశ్వరాచారీ,ఓబిసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యావర్గ సభ్యులు పాశం రాఘవరెడ్డి,మ్యాకల వెంకటయ్య,జక్కుల నారాయణ, చెన్నవేని మల్లయ్య,రాజకొంరయ్య,తదితరులు పాల్గోన్నారు.

## ముదిరాజ్ మహాసభ శంకరపట్నం మండల అధ్యక్షుడిగా బిక్షపతి

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ ముదిరాజ్ మహాసభ శంకరపట్నం మండల అధ్యక్షుడిగా లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొలవేని బిక్షపతి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ... రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజులు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలన్నారు. నియామకమైన పొలేవని బిక్షపతి ని అభినందిస్తూ ముదిరాజులని ప్రోత్సహిస్తూ కుల సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షుడు పండుగ బాలు ముదిరాజ్, చిగురు మామిడి జడ్‌పిటిసి సభ్యులు గీకురు రవీందర్, మానకొండూరు నియోజకవర్గం యువత ఇంచార్జీ గుళ్ళ రాజు ముదిరాజ్, బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, మాజీ జిల్లా ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ పోలు లక్ష్మణ్, రామడుగు మార్కెట్ కమిటి చైర్మన్ మామిడి తిరుపతి, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పండుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



చంద్రబాబు కాలనీకి చెందిన కాంతాల గణేష్ (22) అనే యువకుడు శుక్రవారం కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. రాజ్‌ఠాకూర్ వెంట కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, ఆసిఫ్ పాషా, నజీమ్, మిట్టపల్లి మహేందర్ తదితరులున్నారు.

## జీపి ఉద్యోగుల సమస్యలుపరిష్కరించాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణలో గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను బిఆర్‌ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ పరిష్కరించి ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలవాలని అధికార బిఆర్‌ఎస్ పార్టీ కన్నాపూర్ ఎంపిటిసి భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు కన్నాపూర్ ఎంపిటిసి మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి దంపతులు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ... తెలంగాణలో అన్ని వర్గాలకు అండగా సిఎం కేసీఆర్ ఉన్నారని, గ్రామంలో పారిశుధ్యం కార్మికులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు అనేక సేవలందిస్తున్నారని, గ్రామపంచాయతీ ఉద్యోగుల సేవలను గుర్తించి వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం, సిఎం కేసీఆర్ నెరవేర్చి ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## 24గంటల విద్యుత్‌పై నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంత రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ కెసిఆర్ దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతుకు ఉచిత విద్యుత్ అందించింది, ఏక కాలంలో రుణాలు మాఫీ చేసింది, సబిడీస్ పై రైతుకు పని ముట్లు అందించింది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. రైతుకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేయలేని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. అలాగే బిఆర్‌ఎస్ నాయకులు చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఉచిత 24గంటల విద్యుత్ ఇవ్వడంపై కాంగ్రెస్ నేతలు జీవన్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డిలు విసిరిన సవాలును ఎందుకు స్వీకరించట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనారేవంత్ రెడ్డిపై అనవసరపు ఆరోపణలను మాని ఉన్న ఈ మూడు నెలలో సమయంలో రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బషీరుద్దీన్, పెండ్యాల నారాయణ రెడ్డి, వంగ మోహన్ రెడ్డి, కనిమేని శ్రీనివాస్, క్యారం రాజు, కమ్మరి శ్రీనివాస్, యారటి భరత్, గంత సాయి కుమార్, బంటు దేవేందర్, వెంకట వినయ్, కుడుదుల శ్రీకాంత్, బరిగేలా ధనుష్, కుడుదుల లింగయ్య, యారటి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సురేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి దంపతులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎం. సురేందర్ కు శుక్రవారం కన్నాపూర్ గ్రామ ఎంపిటిసి మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఎస్ఐ నీతి నిజాయితీతో నిబద్ధతతో నిస్వార్ధముతో ప్రజలకు సేవలు అందిస్తున్న సురేందర్ సేవలను గుర్తించిన పోలీస్ శాఖ ఉన్నతాధికారులు హెడ్ కానిస్టేబుల్ గా ఏఎస్ఐగా, ఎస్ఐగా పదోన్నతి కల్పించారని ఆయన సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ప్రస్తుతం కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం అధికారుల జిల్లా అధ్యక్షునిగా సేవలందిస్తున్నట్లు వెల్లడించారు.

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

శంకరపట్నం, ప్రభాత వార్త:



అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్ కుమార్ అక్రమ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... వీణవంక మండలం చల్లూరు, కోర్కల్ గ్రామాల నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం తెల్లవారుజామున పట్టుకుని కేశవపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అక్రమ ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అక్రమ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు.

# ఆశావాహుల సరికొత్త వ్యూహం



- బయటకు వస్తున్న వైనం
- నేటి నుంచి ఆ నలుగురి పాదయాత్ర
- మా జెండా ఎజెండా కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలి
- రామగుండం బిఆర్ఎస్ పార్టీలో హాట్ హాట్‌గా పాలిటిక్స్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో ఆశావాహుల రాజకీయ పాదయాత్ర శనివారం నుంచి ప్రారంభిస్తున్నారు. ఇంత కాలం అంతర్గతంగా సాగిన రాజకీయాలు ఇక నుంచి తెరపైకి వస్తున్నాయి. శనివారం ఉదయం పది గంటలకు మున్సిపల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పిస్తారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తారు. అనంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లో పాదయాత్ర ప్రారంభిస్తారు. ఈ పాదయాత్రలో రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు పాల్గొంటారు. సింగరేణి కార్మిక నాయకులు, సింగరేణి సంస్థలో గుర్తింపు పొందిన టిబిజికెఎస్ సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వరిస్తున్న మిర్యాల రాజిరెడ్డి, మరో ఉద్యమ నాయకుడు అసంఘటిత కార్మిక సంఘాల నాయకుడు, మున్సిపల్ కార్పొరేషన్‌లో సీనియర్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మరో మహిళా అభ్యర్థి గ్రామీణ ప్రాంతాలలో ప్రజాప్రతినిధిగా ప్రజలలో ఉన్న పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కాగా మరో అభ్యర్థి రామగుండం కార్పొరేషన్ తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ తదితర నాయకులు రాజకీయ పరంగా వారి రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధం అవుతున్నారు. కార్మిక రంగంలో అనుభవం కలిగిన ఈ నాయకులు ఈ ప్రాంతంలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండిప్రజలను వారికి సేవ చేసేందుకు ఒక అవకాశం కల్పించాలని, పార్టీ అధిష్టానంను విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఈ నలుగురు నాయకులు కూడా వివిధ రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న దరిమిలా పార్టీ టికెట్ ఆశించే అర్హతలు కలిగి ఉండటం వలన పార్టీ టికెట్ ఇవ్వాలనికోరుతున్నట్లు వారు భావిస్తున్నారు. ఇక ఈ పాదయాత్రలో ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీ అధినేత కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించి నూతన రికార్డు నెలకొల్పాలని వారు ఆకాంక్షతో ఉన్నట్లు వారు తెలిపారు. తమ జెండా ఎజెండా అంతా కూడా సిఎం కెసిఆర్ అని, వారు గట్టిగా చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి తమ ఆకాంక్ష అని వారు వాదిస్తున్నారు. ఈ పాదయాత్రలో రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఈ పాదయాత్రను అవకాశంగా తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ పాదయాత్ర పట్ల పలువురు రాజకీయ నాయకులు, పరిశీలకులుమరో రకంగా భావిస్తున్నారు.

# రైతు సంక్షేమం కోరేది కాంగ్రెస్ పార్టీ



- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో రైతులకు ఉచితంగా కరెంట్ సరఫరా చేయాలని ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమం కోసం ఆలోచించి రైతు కుటుంబం నుంచి మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి గత రెండు దశాబ్దాల క్రితం రైతులకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలనే పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఆయన ముఖ్యమంత్రి అయిన తొలి సంతకం కూడా రైతుల ఉచిత కరెంట్‌పైనే సంతకం చేశారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైతుల పట్ల, రైతుల సమస్యల పట్ల అవగాహన లేని కెసిఆర్ సలహాలు ఆ రోజు రాష్ట్రంలో తీవ్ర ప్రకంపనలు లేపాయని అన్నారు. రైతులు లేని ధర్నాను గోదావరిఖనిలో రైతు ధర్నాగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే అవగాహనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకే ఎజెండాతో పని చేస్తున్నాయని, వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, బిఆర్ఎస్, బిజెపిని బొంద పెట్టడానికి ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు అవగాహన లేకపోవడం వల్లనే కరెంట్ సబ్ స్టేషన్ల ముందు ధర్నాలు నిర్వహించడమని ఆయన తెలిపారు.

## పరిపాలన చాతగానీ ఎమ్మెల్యే...

రామగుండం ఎమ్మెల్యేకు పరిపాలన నిర్వహణలో పూర్తిగా విఫలం అయ్యాడని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఎద్దేవ చేశారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో గత 15 రోజులుగా ఒక్క అధికారి కూడా లేకపోవడం ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. రామగుండం కార్పొరేషన్ కమీషనర్‌తో సహా ఇంజనీర్లు, అకౌంటెంట్, ఇతర ప్రముఖ అధికారులు అందరూ సెలవుల పేరుతో కార్యాలయాలకు రాకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు పాలనపై అవగాహన లేకపోవడం వల్లనే మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన అస్తవ్యస్తంగా మారి స్తంభించి పోయిందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం.రవికుమార్, పెద్దెల్లి ప్రకాష్, ముక్కల శ్రీనివాస్, యుగేందర్, మారెల్లి రాజిరెడ్డి, పెండ్యాల మహేష్, నజీమోద్దిన్ తదితరులున్నారు.

# ఆగస్టులో ఎఐటియుసి రాష్ట్ర మహాసభలు

- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆగస్టు నెల 25, 26, 27 మూడు రోజుల పాటు రాష్ట్ర ఎఐటియుసి మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఈ సమావేశంలో చర్చించి, పలు అంశాలపై కీలక తీర్మాణాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సభల్లో ఎఐటియుసి రాష్ట్ర నాయకులతోపాటు జాతీయ స్థాయి నాయకులు, మైన్స్ ఫెడరేషన్ సంబంధించిన నాయకులు పాల్గొంటారని, సింగరేణి సంస్థలో కార్మిక సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల కాలపరిమితి దాటి పోయి సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో పది సంవత్సరాలుగా టిబిజికెఎస్ లాంటి అధికార పార్టీ సంఘం గుర్తింపు యూనియన్‌గా ఉండటం వల్ల కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారని ఆయన అన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో కార్మికుల సమస్యలపై ఏ ఒక్క నాడు కూడా సమ్మె నోటీసు లాంటి కార్మికుల డిమాండ్ పత్రాన్ని యాజమాన్యంకు ఇవ్వడంలో టిబిజికెఎస్ విఫలం అయ్యిందని అన్నారు. సింగరేణి సంస్థ 500 కోట్ల రూపాయల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలో కార్మికుల పిల్లలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా గానీ ఒక మెడికల్ కళాశాలను నిర్మిస్తే ఆ యాజమాన్యాన్ని 50శాతం మేనేజ్‌మెంట్ కోటా ఇచ్చిన విధంగానే కార్మికుల పిల్లలకు కూడా 50శాతం సీట్లు రిజర్వేషన్ కేటాయించాలని ఆయన అన్నారు. 500 కోట్లు ఇవ్వడంతోపాటు సింగరేణి స్థలాన్ని దారదాత్తం చేసి, సింగరేణి ఆసుపత్రిని అనుసంధానం చేసి అనేక రకాలుగా సహకరిస్తున్న సింగరేణి సంస్థ పిల్లలకు 50శాతం కేటాయించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి నాయకులు రాజ్‌కుమార్, మడ్డిఎల్లయ్య, ఎల్.ప్రకాష్, వైవి.రావు, కంది రాజరత్నం, జూపాక రాంచందర్, రంగు శ్రీనివాస్, మహేష్ తదితరులున్నారు.




## సర్వేయర్లకు ఆటోకాడ్ సివిల్ 3డి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై శిక్షణ తరగతులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సర్వేయర్లకు ఆటోకాడ్ సివిల్ 3డి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై సింగరేణి కంపెనీ స్థాయిలో ఎంపిక కాబడ్డ 24 మంది సర్వేయర్లకు స్థానిక సిమ్ టార్స్‌లో శుక్రవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్, జిఎం సర్వే కార్పొరేట్ పిఎస్‌కె రవి హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 28 వరకు 15 రోజుల పాటు సర్వేయర్లకు ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని సంస్థకు ఉపయోగపడాలని వారు సూచించారు. కార్యక్రమంలో డిజిఎం సిమ్ టార్స్ ఎకెకె శర్మ, ఎస్ఇ నిమ్ ఎస్‌డి.హుస్సైని, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, దినకర్ ఫ్యాకల్టీ, చందన టెక్నాలజీ తదితరులున్నారు.

## రిక్రియేషన్ సదుపాయాల ఏర్పాటు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 1 హెచ్‌డి ఎంటర్ప్రైసెస్ ఓబి కాంట్రాకుట కార్మికులకు సంక్షేమం, వినోదం కోసం రిక్రియేషన్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియాలో ఈ నెల 12న జరిగిన 18వ ఏరియా త్రైపాక్షిక రక్షణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూషణ్ ప్రసాద్ సింగ్ సలహా మేరకు ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు ఆదేశాలతో ఓసిపి 1లో ఓబి పనులు చేపట్టిన హెచ్‌డి ఎంటర్ప్రైసెస్ సంస్థ ఉద్యోగుల సంక్షేమం, మానసిక వినోదం కోసం కాంటీన్, మినరల్ వాటర్ ప్లాంట్‌తోపాటు వారికి వినోదం కోసం క్రీడలు అందించడానికి టివి, క్యారెమ్ బోర్డు, చెస్, వాలీబాల్, షెటిల్ లాంటి వినోద, క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. ఓసిపి 1 గని ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ పర్యవేక్షణలో, గని మేనేజర్ ఉదయ్ హరిజన్, సంక్షేమాధికారి సునీల్‌ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించి, కార్మికులు సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీకి రామగుండం నియోజక వర్గంలో గట్టి షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, టిబిజికెఎస్ సంఘం జిఎం సెంట్రల్‌కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబిజికెఎస్ యూనియన్ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ, యూనియన్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. శంకర్ నాయక్‌తోపాటు ఆయన సారథ్యంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్, బిజెపిల నుంచి ప్రభాకర్ గౌడ్, కృష్ణ, రఫీక్, పోగుల వీరారెడ్డి, సలావుద్దీన్, 15వ డివిజన్ టౌన్ యూత్ కమిటీలతోపాటు మరికొందరు త్వరలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

## పండ్ల మొక్కల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామస్తులందరికీ పండ్లు, పూల మొక్కలను అందజేశారు. ఇంటింటికి తన సిబ్బందితో కలిసి ఆయన స్వయంగా వెళ్లి మొక్కలు అందజేశారు. ప్రతీ ఇంటిలో పండ్ల, పూల మొక్కలను పెంచుకోవాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితోపాటు సీనియర్ మేట్ కనకయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో వర్ధవెల్లి రాములు సేవలు అభినందనీయం

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తించిన వర్ధవెలి రాములు సేవలు అభినందనియమని ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం చొప్పదండి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిర నందు వరదవెల్లి రాములు, కార్యాలయ సహాయకులు పదవి విరమణ మహోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హజరై సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధవెల్లి రాములు తో అనుబంధం చాలా సుదీర్ఘమైందని అతను కార్యాలయానికి చేసిన సేవలు మరువురానివాని ఇలాంటి సహాయకులు దొరకడం చాలా కష్టమని అతను ఇంటికంటే కార్యాలయాన్ని తన ఇంటిగా బావించి ప్రతి అధికారులను తన బిడ్డల వలె చూసుకున్నాడని ప్రతి అవసరాన్ని తన పిల్లల అవసరంగా చూసుకుని 25 సంవత్సరాలుగా కార్యాలయానికి సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం సభ్యులు మాచర్ల సౌజన్య, ఎంపిడిఒ స్వరూప, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, ఎంపిటిసిసభ్యులు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పూర్వం పనిచేసిన ఎంపిడిఒ, పంచాయితి అధికారులు, కార్యాలయం సిబ్బంది, పంచాయితి కార్యదర్శులు, కుటుంబ సభ్యులు, శ్రేయోబిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఎబివిపి ఆద్వర్యంలో మానవహారం

చొప్పదండి ప్రభాతవార్త:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో మార్పుకోసం మహ ఉద్యమం లో బాగంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద మానవహారంతో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేషవేణి వేణు మాట్లాడుతూ ప్రాణాత్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను, నిరుద్యోగులను, ఉద్యోగులను, రైతులను, కార్మికులను, మహిళలను ఇలా అన్ని వర్గాల వారిని నయవంచన చేస్తూ అన్ని రంగాల్లో నిర్విర్యం చేసి, తెలంగాణ అభివృద్దిని పాతలంలోకి తొక్కిన ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బోధన, బోధనేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్రంలో మూసివేసిన 8624 పాఠశాలలను పున: ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మునిగంటి రాజు, నగర సంయుక్త కార్యదర్శులు జాప కుమార్, పిట్టల శ్రీనివాస్, నగర ఎస్ఎఫ్‌డి కన్వీనర్ రాజన్నల సాగర్, కార్యకర్తలు గుంట మహేష్, సిద్దిక్ అలీ, వెంకటేష్, అజయ్, వెంకటసాయి,



తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో దళిత మోర్చా మండల అద్యక్షులు లింగంపల్లి కళ్యాణ్ ఆద్వర్యంలో భారత రాజ్యాంగ నేత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ హజరై మాట్లాడుతూ బారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల మీద నిర్లక్ష్యం వహిస్తుందని ఓట్ల రాజకీయం కోసమే దళితబందు పేరుతోదళితుల ఓట్లను వేసుకుని అధికారులు వస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వమునకు దళితుల మీద చిత్తశుద్ది ఉంటే నిరుపేదలైన అర్హత కలిగిన వారందరికి దళిత బందు తక్షణమే అమలు చేయాలని, చెప్పులు కుట్టే వారికి డప్పు కొట్టే కళాకారులు అందరికి ప్రతి నెల 5000 రూపాయల ఆసరా పెన్షన్ అమలు చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులుసుదర్శన్ రెడ్డి, దళిత మోర్చ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సురేష్, వైస్ ప్రెసిడెంట్ కొలపురి కార్తిక్, ముద్దం చందు, కార్యదర్శి కుక్కల అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూంరెడ్డి, ఉల్లాజి స్వామి, ఒబిసి మోర్చా అద్యక్షులు వీరేష్, బిజెవైఎం అద్యక్షులు మహేష్, పాలకుర్తి శ్రీకాంత్, నరేష్, లక్ష్మణ్, మేడిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో బోనాల పండగ

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో తెలంగాణ మహంకాళి బోనాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలు బోనాలు ఎత్తుకోగా విద్యార్థులు డప్పు చప్పుల్లతో పోతరాజుల వేషాలతో స్థానిక పోచమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. దేవాలయంలోబోనం సమర్పించి తిరిగి వచ్చి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ మన తెలంగాణ సాంప్రదాయమని మనం ఏ స్థితిలో ఉన్న మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ లింగారావు, ప్రధానోపాధ్యాయులు ఎం. శంబయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

రామడుగు ప్రభాతవార్త:



బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను దగా చేస్తుందని బారతీయ జనతాపార్టీ మండల దళిత మోర్చా అద్యక్షులు సంటి జితేందర్ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా దళిత మోర్చా మండల అద్యక్షులు సంటి జితేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన దళితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేయకుండా మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని దళితబందు ఇస్తామని చెప్పి అధికార పార్టీ నాయకులకే దళితబందు వర్తింపజేస్తున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. దళిత బందు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హమీలను వెంటనే నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు కల్లెం శివ, జయంత్, వార్డు సభ్యులు పల్లపు చిరంజీవి, వేముల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో మున్నురుకాపులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని గంగాధర మండల పరిషత్ అద్యక్షులు శ్రీరామ్ మధుకర్ అన్నారు. తెలంగాణ మున్నూరుకాపు సంఘం ఆద్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గంగాధర బ్లాకులో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి ఐదువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాలలో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు విద్యార్థి విద్యార్థుల హస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలానికి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు సత్తినేని శ్రీనివాస్, బొల్లం లింగమూర్తి, దామర కొండ సంతోష్ పటేల్, మద్దపెల్లి శ్రీనివాస్, ఆకుల మదుసుదన్, మద్దపల్లి గంగాధర్, వేముల అంజి, పుల్కం గంగన్న, రాసూరి మల్లేశం, వంగల మల్లికార్జున్, పానుగంటి సత్యం పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళితబందు ఇవ్వాలి

గంగాధర ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన దళిత కుటుంబాలకు దళితబందువును ఇచ్చి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య అన్నారు. దళితలను మోసం చేయడానికి మాత్రమే దళితబందు ప్రవేశపెట్టారన్నారు. పేదల కళ్లలో వెలుగు నింపాల్సిన టిఆర్ఎస్ ప్రభుత్వందళితబందు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో పేద దళితులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశల పల్లకిలో చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజశేఖర్, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో గోరింట పూజ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో గోరింట పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు భక్తులు అమ్మవారికి గోరింటాకు తమలపాకులు పండ్లు పలాలు సమర్పించి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు గోరింట ప్రత్యేకతను భక్తులకు వివరించారు. మహిళలు అధిక సంఖ్యలో గోరింటాకు పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ సందర్బంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ కార్యకర్తలు వారి సేవలను అందించారు.

# శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ కృషితో నెరవేరిన ఇస్లాం నగర్ వాసుల చిరకాల కోరిక

- 106 మందికి ఇండ్ల పట్టాల పంపిణీ
- సంకెపల్లికి 10 మందికి ఇండ్ల పట్టాల పంపిణీ
- మిగిలిన 45 ఇండ్లకు త్వరలో నష్టపరిహారం
- ముంపు గ్రామాలకు 235 కోట్ల చెల్లింపు
- 42 కోట్లతో త్వరలో మిగిలిన ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు
- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు



**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

నాంపల్లి ఇస్లాంనగర్‌కు చెందిన 106 కుటుంబాలకు, సంకెపల్లి గ్రామానికి చెందిన 15 మంది కుటుంబాలకు ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే రమేష్‌బాబు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేములవాడ పట్టణం నలువైపులా శరవేగంగా అభివృద్ది చెందుతోందని అన్నారు. ముంపు గ్రామాల సమస్యలు కూడా ఒక సవాల్‌గా మారిందని సవాళ్లను స్వీకరించి ధీటుగా జవాబు చెప్పి ప్రజలవైపు ఉంటామన్నారు. అనునిత్యం ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారుల సాయం మరువలేనిదని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రధానమైన సాగునీరు, ముంపు గ్రామాల సమస్యలు, దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. నియోజక వర్గంలో ప్రతి నిరుపేదకు న్యాయం చేయడమే మా లక్ష్యమని, రైల్వే లైన్ బాధితులకు కూడా నష్టపరిహారం విషయంలో నావంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీ బంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు అందజేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇస్లాంనగర్ వాసులు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, వైస్ ఎంపీపీ రామచంద్రరావు, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, కౌన్సిలర్‌లు జడల లక్ష్మి, యాచమనేని శ్రీనివాసరావు, ఇప్పపూల అజయ్, పట్టణ అద్యక్షులు పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, డైరెక్టర్ పీర్ మహ్మద్, ఆర్‌డివో పవన్ కుమార్, ఎంఆర్‌వో రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం...

- టిపిసిసి మాజీ జిల్లా అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు...
- ఎర్ర రాజు ఫౌండేషన్ సభ్యులకు ఘన సత్కారం



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

ఎర్ర రాజు ఫౌండేషన్ ఆర్గనైజర్ ఎర్ర వినయ్ టీమ్ సభ్యులకు జిలాల యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు మిత్ర బృందం తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల ముదిరాజ్ సంఘం ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్‌రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వాహక సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు అలవాటు కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎర్ర రాజు ఫౌండేషన్ అభినందనీయమని, ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించాలని పేర్కొన్నారు. తండ్రి పేరు మీద ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్‌రావు, జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు మిరాల శ్రీనివాస్ యాదవ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం మధుకర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు విషయంలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించిన బిఆర్ఎస్ నేతల తీరు సరికాదన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోనీ), జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి శ్యామ్, కొండ రాజు, చిలగని నరేష్, ఎన్నాం నరేష్, తాటిపాముల ప్రవీణ్, దీకొండ భాస్కర్, ద్యావనపల్లి రాంప్రసాద్, కూరపటి కిరణ , చిలుక శ్రీనివాస్, వేముల సాయి, కారంపూరి శ్రీకాంత్, మామిడాల గణేష , వెంగల శివ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండ...

**రుద్రంగి, ప్రభాతవార్త :**

ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. ప్రమాదాలలో మరణించిన రుద్రంగి గ్రామానికి చెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబాలకు 4 లక్షల భీమా చెక్కులను శుక్రవారం ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య నాయకులతో కలిసి వేములవాడలోని తన నివాసంలో చెన్నమనేని రమేష్‌బాబు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 23 మంది కార్యకర్తల కుటుంబాలకు 46 లక్షలు అందజేశామని తెలిపారు. రుద్రంగి గ్రామానికి చెందిన అంబటి ధనరాజ్, గుగులోతు లక్ష్మిలకు 4 లక్షల భీమా చెక్కులను అందించడం జరిగిందన్నారు. అంబటి ధనరాజ్ కారు ప్రమాదంలో మరణించగా, గుగులోతు లక్ష్మి భర్త విద్యుత్ షాక్‌తో మరణించారు. భీమా మంజూరుకు సహకరించిన మంత్రి కేటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, రుద్రంగి గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, కొమిరె శంకర్, చెప్యాల గణేష్, అంబటి గంగాధర్, దయ్యాల నారాయణ, కాదాసు లక్ష్మణ్, దాసరి గంగరాజం, తలారి నర్సయ్య, అంబటి రాములు, పూదరి శ్రీనివాస్, గెంటె ప్రశాంత్, దయ్యాల పెద్దులు, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త



# నవత పాఠశాలలో పోచమ్మ బోనాలు


**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు తయారు చేసి గ్రామంలో ఊరేగించారు. విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో వెళ్లి అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించారు. విద్యార్థుల వివిధ వేషధారణ, ఆటపాటలు ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తిపాక నాగరాజు మాట్లాడుతూ ఆషాడ మాసంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

**రుద్రంగి, ప్రభాతవార్త :**




రుద్రంగి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కుటుంబ సభ్యులు అధికారులు, నాయకులతో కలిసి రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధికారులు, బిఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ఎంపీపీ గంగం స్వరూపారాణి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెనోన జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, ఎంపీడీవో శంకర్, ఎంపీవో సుధాకర్, రుద్రంగి గ్రామశాఖ అధ్య క్షులు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష , కొమిరె శంకర్, చెప్యాల గణేష్, దయ్యాల నారాయణ, కాదాసు లక్ష్మణ్, పూదరి శ్రీనివాస్, ఏపీఎం రాజు, ఉపాధిహామీ ఈసీ అశ్విని, టిఏ ధనుంజయ్, మండల పరిషత్ సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు చేయించిన ఎస్ఐ

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారి వర్షాల కారణంగా గుంతలమయంగా మారడంతో ఎస్ఐ ప్రభాకర్ తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ప్రజల సహకారంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతుండడంతలో ఇట్టి విషయాన్ని గుర్తించిన ఎస్ఐ ప్రభాకర్ చొరవతో ట్రాక్టర్‌తో మట్టి పోయించి దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐకి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఓదెలు, నరేష్, హోంగార్డు రాము, తర్రె మనోహర్, దావల రవి ఉన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు కూడ సాగునీరు అందలేదు



మంథని - ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గంలోని ఒక్క ఎకరానికి కూడ సాగునీరు అందలేదని ప్రాజెక్టు పేరుతో ఇక్కడి నుండి నీళ్లు, ఇసుక, ఖనిజ సంపదను దోచుకపోయారని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి సాగునీరు అందిస్తుందని చెపుతున్న ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించి మూడు బ్యారేజీలు కట్టిన మంథని నియోజకవర్గంలోని రైతులకు ఒక్క ఎకరానికి కూడ సాగునీరు అందించటంలేదని పైగా వేలాది ఎకరాలు బ్యాక్‌వాటర్‌తో ప్రతి సంవత్సరం ముంపుకు గురవుతున్నాయని ఆయన తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ మూలంగా మంథని నియోజకవర్గంలోని గగోదావరి పరివాహక ప్రాంతంలో వేలాది ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని ఆయన తెలిపారు. దీనిమూలంగా గత 5 సంవత్సరాల నుండి ముంపు రైతులు వ్యవసాయం చేసుకునే పరిసి_ఇలో లేకుండా పోయారని వీరికి క్రాఫ్ హాలీడే కూడ సక్రమంగా ఇవ్వటం లేదన్నారు. ముంపుకు గురవుతున్న వ్యవసాయభూములకు ప్రభుత్వం వెంటనే పంటనష్ట పరిహారం చెల్లించాలని అదేవిధంగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించిన ఎన్ని వేల ఎకరాలు ముంపునకు గురవుతున్నాయో తేల్చి వెంటనే ఆభూములను మార్కెట్ ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ప్రాజెక్టులో నీటిని ఎత్తిపోస్తున్నపు ఏడల్లా పంటపొలాలు నీటమునిగిపోతుతన్నాయని ఈ విషయలో రైతులు ఎన్నోసార్లు రోడెక్కి నిరసనలు చేసినను ప్రభుత్వం స్పందించటం లేలదని ఆయన అన్నారు. ఈ సమస్యపైన ప్రతి సారి అసెంబీ ్లలో ప్రస్థావించినట్లు ఆయన తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ముంపుకు గురవుతున్న భూములకు పంటనష్టం చెల్లించి ఆ భూములను మార్కెట్ ధరకు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వెంకటాపూర్ సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మాజీ ఎంపిటిసి కుదుదుల వెంకన్నతో పాటు ముంపు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబి ్ధదారులకు చెక్కులను అందించారు. డివిజన్‌లోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్ మండలాలకు చెందిన మొత్తం 101 మంది లబ్ధిదారులకు ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిదంగా ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వార ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న 46 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇనుముల సత్యానారయణ, సెగ్గెం రాజేవ్, పేరవేన లింగయ్యయాదవ్, ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, రావికంటి సతీష్, అయేషా ఫాతిమా, నిహారికతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనిలో రామాలయా నిర్మాణానికి భూమిపూజ



మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని రచ్చపల్లి ఆర్ అండ్‌ఆర్ కాలనిలో సింగరేణి ఆద్వర్యంలో రూ.40లక్షలతో నిర్మాణం చేసే రామాలయాని శుక్రవారం ఆర్జీ3 జిఎం సుధాకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆర్‌అండ్‌ఆర్ కాలనిలో రచ్చపల్లి గ్రామం త్వరితగతిన అభివృద్ధి చెందినదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రచ్చపల్లి సర్పంచ్ కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు, కుర్చీలు అదేవిదంగా గ్రామాల్లోని లింకురోడ్లు, పైపులైన్లు, దోభీఘాట్‌కు, స్మశాన వాటికకు వెళ్లటానికి రోడ్డు, చెరువుకోసం 10ఎకరాల స్థలాన్ని ఇప్పించాలని అదేవిధంగా గ్రామంలో తాగునీటి సరఫరా కోసం మినరల్ వాటర్ ప్లాంటుతోపాటు 15బోర్లు ఏర్పాటు చేయాలని గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి పపనులు పూర్తి చేయాలని ఆయన జిఎం కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, పివో రాజేందర్, టిబిజికెఎస్ నాయకులు గౌతంశంకర్, టి.నాగేశ్వర్‌రావు, ఎస్ఎస్ఓ లక్ష్మినారాయణ, ఎస్టేట్ అధికారి ఐలయ్య, సివిల్ డిజిఎం పద్మరాజ్, డిప్యూటి పిఎం మారుతి, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనవాస్, జెఇ సాయికిరణ్, ఉపసర్పంచ్ గుర్రాల సదానందంతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు..

# ప్రమాదవశాత్తు మృతిచెందిన వ్యక్తికి తపాల భీమాతో అండ

మంథని - ప్రభాతవార్త

తపాలశాఖ వారి ప్రమాదభీమా తీసుకున్న ఖానాపూర్ గ్రామానికి చెందిన మహిళా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబసభ్యులకు శుక్రవారం పోస్టల్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్, ఎంపిపి కొండ శంకర్ రూ.10లక్షల ప్రమాదభీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో రూ.399తో ప్రమాదభీమా చేసిన మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన రాపాక సౌజన్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందినదని ఆయన తెలిపారు. ఆమె కుటుంబానికి పోస్టల్ భీమా రూ.10లక్షలు నేడు ఎంతో ఆసరాగా నిలుస్తాయనా ్నరు. ప్రజలు పోస్టల్ బీమాను తీసుకుని వారి భధ్రత కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్పంచ్ పుట్ట రామయ్య, పోస్టు ఇన్ ్సపె ్కటర్ నరేశ్, పోస్టు మాస్టర్ రవి, ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సిఐటియు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడివో ఆఫీస్ ముందు జరుగుతున్న సమ్మె శుక్రవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రవీందర్, కార్మికులు సారయ్య, రమేష్, తిరుపతి, నాగరాజు, మొగిళి, రవి, సతీష్, అశోక్ 70 మంది కార్మికులు దీక్షలో పాల్గొన్నారు.

మంథని వార్త

# యదేశ్చగా అక్రమ మట్టి రవాణా దందా

## అనుమతి ఒకచోటా-తరలింపు మరోచోటా

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి ప్రభావిత గ్రామాల పేరుతో యదేశ్చగా అక్రమ మట్టి రవాణా కొనసాగుతుంది. అనుమతి పేరుతో కొంతమంది అక్రమార్కులు దర్జాగా అక్రమంగా మట్టి రవాణా దందా నిర్వహిస్తున్నారు. ఆర్జి3 పరిదిలోని సింగరేణి ప్రభావిత గ్రామాలైనా లద్నాపూర్, రాజాపూర్ లోని సింగరేణి స్థలం లో అదేవిధంగా సిద్దపల్లె గ్రామ శివారులో రోజురోజుకు మట్టి మాఫియా రెచ్చిపోతుంది. అనుమతి పేరుతో చుట్టుప్రక్కల ప్రాంతాలకు కూడా పిల్లి కళ్ళు మూసుకోని పాలు తాగిన చందంగా అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. ఇక ఇదే విషయమై సింగరేణి సంస్థ ఆర్జి3 ఏరియాకు సంబందించిన సంబంధిత అధికారుల నుండి వివరణ కోరగా రామగిరి మండలం పన్నూరు గ్రామం లోని ప్లాట్ల కు కొన్ని ట్రిప్పులకు మాత్రమే అనుమతి ఇచ్చామని తెలిపారు. దీనిని ఆసరాగా తీసుకున్న మట్టి మాఫియా సిద్ధపల్లె నుండి మంథని ప్రాంతాలకు, లద్నాపూర్ నుండి మరో గ్రామానికి అక్రమంగా మట్టి ని రవాణా చేస్తున్నారు. అనుమతి లేకున్నా సింగరేణి సంస్థ పేరుతో అక్రమంగా మట్టి రవాణా చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని సంభందిత అధికారులు తెలిపారు. మట్టి మాఫియాపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...

# గ్రామీణ వైద్యులు ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

## -- ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం

## మండల అధ్యక్షులు పైడిపల్లి భీమన్న

జమ్మికుంట, ప్రభాత వార్త:

గ్రామీణ వైద్యులకు ఆర్ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్స్ ఇస్తామని ప్రకటించడాన్ని హర్షిస్తూ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆదర్శ వైద్యులు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పైడిపల్లి భీమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిఎం కేసీఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను ప్రభుత్వ పరంగా గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు అందజేస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఆర్ఎంపి, పిఎంపి ఎదురుచూస్తున్న ట్రైనింగ్ ను తెలంగాణ ప్రభుత్వం మాకు అందించి శిక్షణ ఇచ్చిన అనంతరం సర్టిఫికేట్స్ ఇచ్చినట్లయితే ప్రభుత్వానికి ఎల్లవేళలా ప్రభుత్వానికి అండగా ఉండి రుణపడి ఉంటామని తెలిపారు. వెంటనే జిల్లా కేంద్రాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి గారంపల్లి రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు గోపి, అధికార ప్రతినిధి బిక్షపతి, ప్రచార కార్యదర్శి రవీంద్ర చారి, కోశాధికారి అప్పాల సదానందం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పురుడు పోసుకున్న ఓదెల గ్రామం కుల సంఘాలు

### -- కాళీ మాత ఐక్యత కుల సంఘంగా నామకరణం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలో రాజకీయాలకు అతీతంగా వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ఓదెల గౌడ సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మారుతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ బుద్దే కుమారస్వామి సన్మానించారు. అదే విధంగా వివిధ కుల సంఘాల అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, సలహాదారులను అలాగే పాత్రికేయ మిత్రులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... కుల సంఘాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారాన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పరిష్కరించుకోవాలని, వివిధ కుల సంఘాల కమీటీలు ప్రత్యేక శ్రద్ధతో ఎవరికి అన్యాయం జరగకుండా ప్రతి సమస్యను గ్రామంలోనే పరిష్కరించాలని గ్రామంలో ఎంత పెద్ద సమస్య ఉన్న బయటకు వెళ్ళకుండా మన మధ్యనే పరిష్కరించుకోవడం వలన గ్రామంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన స్వేచ్ఛగా జీవితం కొనసాగిస్తారని, గ్రామం స్వచ్ఛమైన స్వేచ్ఛ గ్రామంగా పేరుపొందే అవకాశం ఉందన్నారు. ఇలా అందరూ సహకరిస్తే గ్రామం చుట్టూ గ్రామాలలో ఓదెల గ్రామానికి మంచి పేరు గుర్తింపు వస్తుందని అన్నారు. అందరూ సమాజంలో మంచి పేరు పొందాలని కోరుకున్నారు. ఈ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం ఇదే జిల్లాలో మొదటిసారి కావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాళీమాత ఐక్యత కుల సంఘంగా కార్యక్రమాన్ని ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిపట్ల శ్రీనివాస్



గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల పోచాలు, పెరిక సంఘం అధ్యక్షులు గోపతి ఎల్లయ్య, తెనుగు సంఘం గౌరవ అధ్యక్షులు తుడి రాజయ్య, మాదిగ సంఘం అధ్యక్షులు రాచర్ల కనకయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పలిపల్లి వెంకటేశ్వర్లు, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రాపల్లి రాజయ్య, సంఘం అధ్యక్షులు కనికి రెడ్డి సతీష్, వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోగే సదయ్య, వైష్ణ సంఘం అధ్యక్షులు అల్లంకి జగదీశ్వర్, బలిజ సంఘం అధ్యక్షులు గోశెట్టి రాజేశం, రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మిల చంద్రయ్య, విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు పోలోజు రమేష్ ముఖ్య అతిథులు మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, వంగ రాయమల్లు, ఏఎంసి డైరెక్టర్ బుద్దే కుమారస్వామి, వివిధ సంఘాల ఉపాధ్యక్షులు చెరుకు సదయ్య, రామడుగు వెంకటేష్, గడిగొప్పుల నరేష్, బండి కుమార్, ఆసంశెట్టి వెంకటేష్, ఎండి. రఫీ, ముఖ్యులు మంద కొమురయ్య, రాచర్ల రాజేశం, మార్క సదానందం, కనికి రెడ్డి సూరి, మెరుగు సారంగం, బోడకుంట శివయ్య, సూత్రాల శ్రావణ్, నాగులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# దళితులందరికి బిఆర్ఎస్ చేసింది ఏమిలేదు

### - అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు చేసింది ఏమి లేదని, వారికి దళిత బంధు, డబుల్ బెడ్ రూం, దళిత కులవృత్తిదారులకు 5000 పెన్షన్ మంజూరు చేయాలని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష ఆదేశాల మేరకు దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ జమ్మికుంట బిజెపి ఎస్సి మోర్చా పట్టణ అధ్యక్షులు శనిగరపు రవి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల సందర్భంగా మొదటి విడతగా కొంత మందికి పంపిణీ చేసి మిగతా వారికి ఇవ్వకుండా నేటికి కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. అలాగే డబుల్ బెడ్ రూం కోసం వేలాది మంది దళితులు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరిగిన నేటికి వారి గోడును కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. దళిత సిఎం నుంచి దళిత బంధు పథకం అందిస్తామని చెప్పిన కేసీఆర్ సర్కార్ మాటలు నీటి మూటలుగా మారాయని, నాటి నుండి నేటి వరకు దళితులను మోసం చేస్తున్నారన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. అలాగే దళితుల ఉపాధికి, ఆర్థికంగా చేయూతనిచ్చే ఎస్సి కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్



ప్రభుత్వందే అన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని, డప్పు కొట్టేవారికి, చెప్పులు కుట్టే వారికి రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ రాజేష్, పల్లపు రవి, శనిగరపు రవి, మోతే స్వామి, మోడం రాజు, ఇల్లందుల శ్రీనివాస్, మారేపల్లి అన్నపూర్ణ, మహమ్మద్ అఫ్రోజ్, తూర్పాటి పోచయ్య, తూర్పాటి సాయిలు, రావుల సమ్మయ్య, చిన్న రాజు, సదానందం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### కల్లెపల్లి అశోక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

కాల్వశ్రీరాంపూర్ ఎంపిడివో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కులక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ అయినా కారోబార్ బిల్ కలెక్టర్స్ స్లీపర్స్ ఎలక్ట్రిషన్స్ వాటర్ మెన్ డ్రైవర్స్ తదితరులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరాహార దీక్షను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సమ్మెను విరమింప చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చెయ్యాలి. పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను వేతనంగా చెల్లించాలి. ఆలోపు జీవోనెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 బిల్ కలెక్టర్ కారోబర్లకు 19,500 కంప్యూటర్ ఆపరేటర్లకు 22,2700 వేతనలుగా



నిర్ణయించాలి ప్రతి నెల రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి వివిధ కేటగిరీలు అన్నిటిని కొనసాగించాలి లేని యెడల రాష్ట్ర వాప్యంగా ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాల్వ వేమారెడ్డి, జిపి కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## దళితులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వం


*మల్యాల, ప్రభాత వార్త:*



దళితుల కోసం పాటుపడుతున్నమంటున్న తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు పథకంలో అర్హులైన వారికి మొండి చేయి చూపుతుందని, దళితులందరికి ఈ పథకంలో లబ్ధి కల్పించాలని కోరుతూ శుక్రవారం బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో స్థానిక బ్లాక్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం పేరిట దగా చేస్తుందని, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, డప్పు, చెప్పులు కుట్టే వారికి నెలకు 5వేల పెన్షన్ మంజూరు చేయాలని, అర్హులైన పేద దళితులందరికి డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు కొత్తూరి సందీప్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి తడగొండ రాజు, బిజెపి నాయకులు నీలం రవి, బలవంతపూర్ ఎంపిటిసి సంగని రవి, నాయకులు వంశీ, రమణ, శేఖర్, గణేష్ లు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం

*రామడుగు ప్రభాతవార్త:*



పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అధికార పార్టీ నేతలు వక్రీకరించి దిష్టిబొమ్మ దహనం చేయడం సమాంజసం కాదని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అద్యక్షులు నాగి శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో రైతులు కాంగ్రెస్ నాయకులతో కలిసి టిపిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. అనంతరం నాగిశేఖర్‌మాట్లాడుతూ 2004 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రైతులకు ఉచిత విద్యుత్ ఫైలు పైనే తమ ప్రభుత్వం సంతకం చేసిందని అన్నారు. ఉచిత విద్యుత్‌కు సంబందించి రాజకీయ లబ్దికోసమే బిఆర్ఎస్ నేతలు ఆరాటపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల మాజీ అద్యక్షులు పిండి శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ మండల అద్యక్షులు మామిడాల నాగరాజు, మాణిక్యం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం దేవకిషన్, పొన్నం శంకరయ్య, బడుగు ఎల్లయ్య, కనకయ్య, మొహమ్మద్ అనీఫ్, సముద్రాల సత్యం, పోచమల్లు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతున్న దళిత బంధు పథకం

## - రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్
## - దళిత బంధు లబ్ధిదారుల యూనిట్‌లను పరిశీలన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి దళిత బంధు పథకం దోహద పడుతుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో ఎస్‌ఆర్‌ఎస్‌పి కాలువ సమీపంఓల దళిత బంధు పథకం కింద ఏర్పాటు చేసిన ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్, ఆయిల్ షాపును రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్ సందర్శించారు. దళిత బంధు పథకం కింద అందిన సహాయంతో ఆటో మొబైల్స్ స్పేర్ పార్ట్స్ దుకాణం ప్రారంభించడం వల్ల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని లబ్ధిదారుడు చైర్మన్‌కు వివరించారు. గతంలో షాప్‌లో వర్కర్‌గా పని చేసే వాడనని, ఇప్పుడు దళిత బంధు సహాయంతో సొంతంగా షాపు ఏర్పాటు చేశానని, గతం కంటే ఐదు రెట్లు అధికంగా ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం పాత్రికేయులతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ దళిత వర్గాలకు రాజ్యాంగ ద్వారా హక్కులు కల్పించి అంబేద్కర్ మేలు చేశారని, అదేవిధంగా దళిత జాతిని ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశగా సిఎం కెసిఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. దేశంలో దళితులు అత్యంత పేదలుగా ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం అందించే పది లక్షల ఆర్థిక సహాయంతో గతంలో క్లీనర్లు, వర్కర్లుగా ఉన్న దళితులు నేడు ఓనర్లుగా మారుతున్నారని, దళిత బంధు లబ్ధిదారుల యూనిట్‌లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తరువాత చాలా సంతోషం కలుగుతుందని, జీవితంలో మంచి మార్పు వచ్చిందని, జీవనోపాధి మెరుగైందని ఆయన అన్నారు.

**నెలకు 30వేల రూపాయలు సంపాదిస్తున్నా...** దళిత బంధు లబ్ధిదారుడు మల్లేష్ మాట్లాడుతూ దళిత బంధు పథకం కింద వచ్చి 10లక్షల రూపాయలతో ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ అండ్ ఆయిల్ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో నెలకు 5వేల రూపాయలు సంపాదిస్తే నేడు నెలకు 30వేల వరకు సంపాదిస్తున్నానని, జీవనోపాధి మెరుగైందని, దళితుల కోసం దళిత బంధు వంటి అద్భుతమైన పథకాన్ని ప్రారంభించిన సిఎం కెసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఈడిఎస్సీ కార్పొరేషన్ మధుసూదన్ శర్మ, ఎగ్జిక్యూటీవ్ అధికారి పి.రవికుమార్ రావు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.







# దేశం గర్వించే పౌరులుగా యువత ఎదగాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** దేశం గర్వించే పౌరులుగా యువత ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు.స్వామి వివేకనంద చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం పొంది 75 సంవత్సరాలు అయిన సందర్భంగా అజాదీక అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్ వేడుకలను చేసుకొవడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలో బిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశమని యువత తలుచుకుంటే ఏదైన సాధ్యపడుతుందని అన్నారు. నేటి యువకులు మంచి విద్యతో పాటు ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడల సాంస్కృతిక కార్యక్రమాలు సంగీతం,యోగా లాంటి అంశాలలో కూడా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమాంలో జిల్లా నేహ్రు యువ కేంద్ర యువజన అధికారి వెంకట్ రాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కేంద్రం రవీందర్, మామిండ్ల దశరథం, రాందాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## కంటి ఆసుపత్రికి సహకారం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మంత్రి గంగుల కమలాకర్‌ని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేకర్ నేత్ర వైద్యశాలను కొత్త పరికరాలతో ఆధునికరించడానికి సమాయం చేవయలసిందిగా అభ్యర్థించారు. ఆ మనవిని విని మంత్రి గంగుల కమలాకర్ సానుకూలంగా స్పందించారు. కంటి ఆసుపత్రిని పలు రకాల కొత్త పరికరాలను సమీకరించుకొని ప్రజలకు మరిన్ని విలువైన సేవలను అందించడానికి ప్రయత్నలు చేస్తున్నమని చైర్మన్ కొండ వేణు మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ హోల్ల, బొమ్మ పవన్, కోల అన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్య సహకారంతో కార్మికులకు సౌకర్యాల కల్పన

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం సహకారంతో కార్మికులకు వారి కాలనీల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పోతనకాలనీలో, యైటింక్లయిన్‌కాలననీలో ఉద్యోగల కోసం రెండు చోట్ల 2వేల ఎల్‌హెచ్‌పి సామర్థ్యం గల ఆర్‌వో ప్లాంట్ల ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ ప్లాంట్లను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఫిల్టర్ బెడ్ నుంచి వచ్చే నీటితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం సహకారంతో ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు, ప్రజలకు స్వచ్ఛమైన, శుద్ధమైన నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ ఒక్కొక్క ఆర్‌వో ప్లాంట్‌కు 16.5లక్షల రూపాయల ఖర్చుతో రెండు ఆర్‌ఓ ప్లాంట్లకు 33లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలకు నిధులటు మంజూరు చేసిన సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.శ్రీధర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల, వారికుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆర్‌ఓ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సంస్థను అభివృద్ధి వైపు పయనించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిఎం అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, కార్పొరేటర్లు సాగంటి శంకర్, తాళ్ల అమృత, బాదె అంజలీ దేవి, జిఎం సివిల్ ధనుంజయ, అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.



# కేసీఆర్ వల్లే కొండగట్టు ఆలయ అభివృద్ధి సాధ్యం

## - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**మల్యాల, ప్రభాత వార్త** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం సిఎం కేసీఆర్ మంజూరు చేసిన 100 కోట్ల నిధుల వల్ల రానున్న రోజుల్లో దేశంలోనే అంజన్న ఆలయానికి గుర్తింపు లభించేలా రూపు రేఖలు మారబోతున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మల్యాల మండలం కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో సందర్శించి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఆలయాల అభివృద్ధికి సిఎం కేసీఆర్ ప్రాధాన్యత కల్పించి వేలకోట్ల నిధులు మంజూరు చేసి ఆలయాలను అభివృద్ధి పరుస్తున్నారని, అందులో భాగంగా యాదాద్రి, వేములవాడ తరహాలో అభివృద్ధికి కొండగట్టుకు వచ్చి ఎంత ఖర్చయినా వెనకాడేది లేదని అంజన్న ఆలయాన్ని అపురూపంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని, అందులో భాగంగానే ఇప్పటికే ఆలయంలో మాస్టర్ ప్లాన్ తో పాటు అభివృద్ధి పనుల ఆహ్లాదమైన వాతావరణంతో పాటు అన్ని వసతులు కల్పించేందుకు గాను, అంజన్న ఆలయంకు ఉన్న భూములలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తో రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ చేపట్టిన కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారం రోజు రాజ్య సభ సభ్యులు సంతోష్ కుమార్ తో ఆలయ భూములో వన మహోత్సవంకు రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్‌లు కొండగట్టులో జరిగే పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. సంతోష్ కుమార్ తో పాటు మంత్రులు కలిసి మొక్కలు నాటేందుకు గాను ఆలయ పరిసరాలను, స్థలాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచులు ఫోరం అధ్యక్షులు సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివకుమార్ తో పాటు పలువురు ధర్మకర్త మండలి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులు లేనిది అవార్డులు ఎక్కడివి

## - సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి
## - పంచాయతీ కార్మికుల వంటావార్పులో పాల్గొని సంఘీభావం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గ్రామాల్లో పంచాయతీ కార్మికులు పనిచేయనిది రాష్ట్ర వ్యాప్తంగా పలు పంచాయతీలకు అవార్డులు ఏలా వచ్చాయో బీఆర్ఎస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై మండల వ్యాప్తంగా గంభీరావుపేట మండల కేంద్రంలో తొమ్మిది రోజులుగా చేపడుతున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి సిపాయి ఎట్లనో గ్రామానికి సఫాయి అట్లుగా పనిచేసే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అన్ని విధాలుగా గ్రామాల్లో పంచాయతీ కార్మికులు పనిచేయకపోతే అవార్డులు ఏలా వచ్చాయో ఆలోచన జ్ఞానం లేకుండా రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని బొందపెట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణలో కార్మికుల సమస్యలు పరిష్కరించలేని పరిస్థితికి రావడం దురదృష్టకరమన్నారు. తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులను పటించుకోవల్సింది పోయి, ఏదో కొంపలు మునిగినట్లు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రోడ్లు ఎక్కి ధర్నాలు, రాస్తారోకో నిర్వహిస్తున్నారని ఎద్దెవచేశారు. ఇప్పటికైన కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు పంచాయతీ కార్మికులు రోడ్డుపై బతుకమ్మ ఆడారు. వంటావార్పు అనంతరం రోడ్డుపైననే భోజనాలు చేశారు. కెకె వెంట మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్, నాయకులు పాపగారి రాజుగౌడ్, లచ్చయ్య, యాదుల్లా, నర్సింహులు, తిరుపతిగౌడ్‌లతో పాటు పటువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

